

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# పింఛన్ల ఆలస్యానికి జగనే కారకుడు



**సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టిన కారణంగానే పింఛన్ల పంపిణీకి నిధుల కొరత**

**ఉన్న 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా ఒక్క రోజులోనే ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ సాధ్యమే**

- పింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16 - 30 మధ్య 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్‌రెడ్డి
- సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదు. నాడు వివేకానందరెడ్డిని గొడ్డలితో చంపించి దానిని చంద్రబాబుకి అంటగట్టి జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేయించాడు. నేడు కావాలనే పింఛన్ల పంపిణీ ఆలస్యం చేయిస్తూ దానిని టీడీపీకి అంటగట్టి దుష్ప్రచారాం చేయిస్తున్నారు. ఈ కుట్రను ప్రజలు తిప్పికొట్టాలి.
- ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని జగన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయకుండా ఏప్రిల్ 3వ తారీఖు నుంచి పంపిణీ చేయిస్తానని సాక్షి పత్రికలో రాయించారు. దీనికి కారణం ఖజానాలో నిధులు లేకనే కదా?
- 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయించడం సీఎస్ జవహార్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి, సీఎం జగన్‌రెడ్డి గార్లదే బాధ్యత.
- జగన్‌రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే పింఛన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారు
- చంద్రబాబు సీఎం కాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తారు. గతంలో రూ.200 ఉన్న పింఛన్ రూ.2000 చేసింది కూడా చంద్రబాబు గారే.
- పింఛన్లు సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహార్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలి.

## తెలుగుదేశం పార్టీ డిమాండ్లు

1. లక్షా 35వేల మంది సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఫించన్లు ఒకటో తారీఖున వారి ఇంటికి చేర్చేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది.
2. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన దబ్బును మరియు జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్య శ్రీకి ఇవ్వాల్సిన నిధులు రూ.13వేల కోట్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా మార్చి 16 నుంచి 30వ తారీఖు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టాడు. దీంతో పింఛన్లు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవు. నొక్కిన బటన్లకు ఇంకా నిధులు పడలేదందుకే?
3. ఈ మోసాన్ని కప్పిపెట్టడానికి జగన్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌పైనా, నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌పైన, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నాడు.
4. వాలంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా, వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడ్డాడు. వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా చేసి వందల మంది సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకుడయ్యాడు.
5. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక జగన్‌రెడ్డి తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగం పరిచినందునే ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది.
6. పింఛన్‌దారుల పట్ల వైకాపాకు ఏమాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేవాడు కాదు. పింఛన్లకు నిధుల కొరత పెట్టేవాడు కాదు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించక పోవడానికి కారణం నిధులు కొరత, రాజకీయ కుట్రేగాని ఎన్నికల కమిషన్ కాదు.దీనికి రుజువు ఏప్రిల్ 3వ తారీఖు నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్తను ప్రచురించింది. ఎందుకు ఇలా సాక్షిలో రాశారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకనే కదా. ఈ వాస్తవాన్ని కప్పి పెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తుంది.
7. చంద్రన్న ప్రభుత్వం రూ.200 ఉన్న పింఛన్ రూ.2000 పెంచారు. ధరలు పెంచకుండానే అదనంగా రూ.1,800 పెంచారు. జగన్‌రెడ్డి రూ.2000 ఉన్న దానిని విడతల వారీగా 5 ఏళ్లల్లో పెంచింది రూ.3,000 మాత్రమే. అన్ని సరుకుల ధరలు భారీగా పెంచి అదనంగా పెంచిన పింఛన్ కేవలం రూ.1,000 మాత్రమే. విడతలవారీ చేసి ఒక్కో పింఛన్ దారుడికి రూ.32,000 ఎగనామం పెట్టాడు జగన్‌రెడ్డి.
8. వైకాపా కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుంది. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్ దారులకు నెలకు రూ.4,000 ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని చంద్రబాబు గారు హామీ ఇచ్చారు.
9. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డిగారు, సెర్ప్‌సీఈవో మురళీధర్‌రెడ్డిగారు, పింఛన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది.



సాక్షి

# 3 నుంచి పింఛన్ల పంపిణీ

ఆర్థిక సంవత్సరం ముగింపు, బ్యాంకులకు వరుస సెలవులే కారణం

- అన్ని జిల్లాల అధికారులకు వెల్లడించిన సెర్ప్
- ఎన్నికల కోడ్‌తో పింఛన్ల పంపిణీకి కొత్త మార్గదర్శకాలు జారీ

ఎన్నికల కోడ్‌తో ప్రత్యేక మార్గదర్శకాలు..

28/03/2024 | Aadhra Pradesh (Andhra Pradesh Main) | Page : 2
Source : https://epaper.sakshi.com/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఎన్నికల్లో జగన్‌కు తన ఓటమి అర్థమైంది. ప్రజాగళం స్పందన కూటమి గెలుపునకు సూచికగా కనిపిస్తోంది. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. వైసీపీ ఫేక్ ప్రచారాలు,కుట్ర రాజకీయాలు చేస్తోంది. పెన్షన్ల వ్యవహారంపై అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోంది. పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జగన్ 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టారు.

- నారా చంద్రబాబునాయుడు

వైసీపీ తొత్తులైన అధికారులను..

**ఎన్నికల విధుల నుంచి తొలగించాలి**

- సీఈఓకు కూటమి నేతల ఫిర్యాదు

8

**పింఛన్ల జాప్యంతో వృద్ధులకు వేధింపులు: కొల్లు**

7

**స్పాట్ అడ్మిషన్ల పేరుతో ఎన్నికల ప్రచారం: రామకృష్ణ**

7

# మండుటెండల్లో అవ్వాతాతలను ఇబ్బంది పెట్టొద్దు

## ఇంటివద్దనే పింఛన్ ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

- వృద్ధులకు అన్యాయం చేసిన మోసగాడు జగన్
- ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర
- పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు
- 15 రోజుల్లో రూ.13వేల కోట్లు మళ్లించి ఖజానా ఖాళీ చేశాడు
- రాజకీయ లబ్ధి కోసం టీడీపీ పెన్షన్లు ఆపిందంటూ జగన్ నీచమైన ప్రచారం
- సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు
- అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.4 వేలు చేస్తాం
- పార్టీ నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో అధినేత టెలికాన్ఫరెన్స్

2



75

**కౌంట్‌డౌన్ కామెంట్రీ**



జగన్ బస్సు యాత్ర తుస్సుమన్నా.. జనం బ్రహ్మరథం పడుతున్నారంటూ నీలి మీడియా ప్రచారం ఆకాశన్నంటుతుంది. మండుటెండల దాటికి జనం బయటకు రాలేకపోవడంతో పెయిడ్ బ్యాచ్‌లతో వైసీపీ తిప్పలు పడుతోంది.

బస్సు యాత్ర తుస్సుమంటె
బహుబాగని అబద్ధాలు!!
దాటుతుండె కోటలెన్నొ
చేతగాని మాటలు...!!

జగనుచూడ జనంవచ్చి
పెడుతున్నరు శాపాలు!
మరో రెండు నెలల్లోన
జగను టీము శోకాలు!!

ప్రజాగళం యాత్రతోటి
తెదేపాకు మహాబలం
గెలుపుదారి కానరాక
నలుగుతోంది అహంభావం..!!

ఫ్యానుపార్టి అబద్ధాల
ప్రసంగాలు పేలవం
కూటమికే ఖాయమైంది
తెలుగు రాష్ట్ర విజయం!!

-మహాదేవ

## కుల, మతాల పేరుతో విధ్వంసం

ఇదే జగన్ అజెండా అని మండిపడ్డ లోకేష్



- రాష్ట్రాన్ని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారని ఆగ్రహం
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదమని స్పష్టీకరణ
- మంగళగిరిలో జోరుగా యువనేత ఎన్నికల ప్రచారం

3

## ఇంటివద్దనే సకాలంలో పింఛన్ అందించాలి

ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సీఎస్‌కు టీడీపీ నేతల వినతి



- ఏ ఒక్కరికి పింఛన్ రాకపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- పెన్షన్ డబ్బులను కాంట్రాక్టర్లకు మళ్లించి కమీషన్లు కాజేసిన ద్రోహి జగన్ రెడ్డి
- జగన్‌రెడ్డి స్వార్థ రాజకీయానికి వాలంటీర్లు, పెన్షన్‌దారులు బలి

5

## ఈ పాపం వైసీపీదే

- వాలంటీర్లకు పెన్షన్ బాధ్యత తప్పించడానికి కారణం అధికారపార్టీనే - లోకేష్

- వివరాలు 2 పేజీలో..

అంబేద్కర్‌ను అవమానించి

## విగ్రహాలు పెడతారా?

- విదేశీ విద్య పథకానికి తిరిగి అంబేద్కర్ పేరు పెడతాం
- ఉండవల్లి రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్

- వివరాలు 4పేజీలో..

## ప్రజాగళం సభల స్పందన గెలుపు సూచకం

రేపటి నుంచి మళ్లీ సభలు: చంద్రబాబు

- వివరాలు 2 పేజీలో..

చైతన్యరథం

# మండుటెండల్లో అవ్వాతాతలను ఇబ్బంది పెట్టొద్దు

## ఇంటివద్దనే పింఛన్ ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

- వృద్ధులకు అన్యాయం చేసిన మోసగాడు జగన్
- ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర
- పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు
- 15 రోజుల్లో రూ.13వేల కోట్లు మళ్లించి ఖజానా ఖాళీ చేశాడు
- రాజకీయ లబ్ధి కోసం టీడీపీ పెన్షన్లు ఆపిందంటూ జగన్ నీచమైన ప్రచారం
- సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు
- అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.4 వేలు చేస్తాం
- పార్టీ నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో అధినేత టెలీకాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): అవ్వాతాత అంటూనే జగన్ వృద్ధులనూ మోసం చేశాడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తేదీన ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి రూ.13 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వలేకపోయిన జగన్... ఆ నెపాన్ని తమపై, ఎన్నికల సంఘంపై నెడుతున్నాడని దుయ్యబట్టారు. పార్టీ నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో చంద్రబాబు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పెన్షన్‌లపై ప్రభుత్వ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తన ఓటమి ఖాయమని అర్థం అయింది... అందుకే ఫేక్ ప్రచారాలు, కుట్ర రాజకీయాల్లో వేగం పెంచాడు. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉంది. వాలంటీర్లను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్న కారణంగానే వారిని కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందన్నారు.

**ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా..**

వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయనీయకూడదని టీడీపీ ఎవరినీ కోరలేదు. టీడీపీ కోరినట్లు కేంద్ర ఎన్నికల సంఘం కూడా చెప్పలేదు. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారు... వారితో ఒక్క రోజులోనే ఇంటింటికీ వెళ్లి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వమే కావాలని ఇవ్వటంలేదు. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బులు..సొంత కాంట్రాక్టర్లకు జగన్ ఇచ్చుకున్నాడు. వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా, ఇవ్వకుండా జగన్ తన రాజకీయ లబ్ధి కోసం నడి వేసవిలో వారిని వేధిస్తున్నాడు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఎందుకు ఇంటింటికీ పెన్షన్ ఇవ్వలేకపోతున్నారు.? ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి. తన రాజకీయ లబ్ధి కోసం బాబాయినే చంపేసిన జగన్‌కు...ఓట్ల కోసం ఇలాంటి కుట్రలు చాలా మామూలు విషయమే. మనం వచ్చాక రూ.4వేల పెన్షన్ ఇంటికే తెచ్చి ఇస్తాం... రెండు మూడు నెలలు తీసుకోకపోయినా అన్నీ కలిపి ఇస్తాం. ఈ విషయాలన్నీ లబ్ధిదారులకు వివరించండి. ప్రభుత్వం గత 15 రోజుల్లో ఎవరెవరికి ఎంతెంత బిల్లులు చెల్లించిందో ప్రకటించాలి. మే 13 తరువాత ఇంటికి పోయే ప్రభుత్వం ఖజానాలో ఉన్న డబ్బునంతా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి... పేదలకు ఇచ్చే డబ్బుల విషయంలో మాత్రం నాటకాలు ఆడుతోంది. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి...ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలి. జిల్లా నేతలు..కలెక్టర్లను, మండల నేతలు.. తహాశీల్దార్లను కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని చెప్పాలి. వాలంటీర్ల విషయంలో మనం స్పష్టంగా ఉన్నాం...వైసీపీకోసం పనిచేయకండి...మీ భవిష్యత్ ను చూసుకునే బాధ్యత మాది. వాలంటీర్లు ఎన్నికల వేళ తప్పులుచేస్తే వారిపైనా కేసులుపడే అవకాశం ఉంది... వాళ్లు అప్రమత్తంగా ఉండాలి.జగన్ రాజకీయ క్రీడలో వాలంటీర్ల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నాడని చంద్రబాబు దుయ్యబట్టారు.

## ప్రజాగళం సభల స్పందన గెలుపు సూచకం

### రేపటి నుంచి మళ్లీ సభలు: చంద్రబాబు

- *జగన్ ప్రభుత్వంపై ప్రజలు కాకతో ఉన్నారు... అందుకే సీఎంకు అడుగడుగునా నిరసనలు*

అమరావతి (చైతన్యరథం): ప్రజాగళం సభలకు వచ్చిన స్పందన మిత్రపక్షాల గెలుపునకు సూచకంగా కనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. పార్టీ నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అనే బలమైన భావన, కసి ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగన్ ప్రభుత్వంపై ప్రజలు కాకతో ఉన్నారు... అందుకే సీఎంకు అడుగడుగునా నిరసనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజాగళం ప్రచార సభలు మళ్లీ 3వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్న అంశాన్ని ప్రతి ఒక్కరికీ వివరించాలి. నా పేరుతోనూ పొత్తులపై తప్పుడు పోస్టులు సృష్టిస్తున్నారు. శింగనమలలో బినామీగా ఉన్న డ్రైవర్‌కు సీటు ఇచ్చారంటే...దాన్ని పూర్తిగా మార్చేసి డ్రైవర్‌ను అవమానపరిచినట్లు ప్రచారం చేశారు. యువత, ప్రజల భవిష్యత్‌కు, రాష్ట్రానికి నేనే డ్రైవర్‌గా ఉండి గమ్యానికి చేరుస్తా. 3 రాజధానులు కట్టానని జగన్ సిగ్గు ఎగ్గూలేకుండా చెప్పుకుంటున్నాడు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం. ముస్లింలలో అభద్రతా భావం కలిగించేందుకు వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎన్డీఏ పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లుకు వైసీపీ బేషరతుగా మద్దతు తెలిపింది. గతంలోనూ మనం ఐదేళ్లు ఎన్డీఏలో ఉన్నాం... ఏనాడూ ముస్లింలకు ఇబ్బంది కలగనీయలేదు. షాదీఖానాలు, హజ్ హౌస్‌లు, ఉర్దూకు రెండో అధికార భాష హోదా, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ ఇచ్చింది మనమే.. కానీ అధికారంలోకి వచ్చాక వాటిని జగన్ రద్దు చేశాడు. జగన్ రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశాడు...వాటన్నింటినీ తీర్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరమని చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఈ పాపం వైసీపీదే

- వాలంటీర్లకు పెన్షన్ బాధ్యత తప్పించడానికి కారణం అధికారపార్టీనే
- అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల ద్వారా మెరుగైన సంక్షేమం
- దొంగలు, రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌లను కట్ డ్రాయర్లపై ఊరేగిస్తాం
- మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): పెన్షన్ల పంపిణీలో వాలంటీర్లపై ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు విధించడానికి వైసీపీనే కారణం, వారిని రాజకీయ అవసరాలకు వినియోగించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థను మరింత పటిష్టపర్చి పెన్షన్లతోపాటు ఇతర సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని యువనేత లోకేష్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి ప్రకాష్ నగర్‌లో సోమవారం నిర్వహించిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కారణంగా పింఛన్లు ఆపేశారని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.

సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసింది, తొలిసారి పెన్షన్‌ను ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అని చెప్పారు. రూ. 200 ఉన్న పెన్షన్ ను రూ. 2వేలు చేసింది చంద్రబాబునాయుడు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ ను రూ. 4వేలకు పెంచి ఇంటివద్దకే అందజేస్తామని స్పష్టంచేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే దొంగలు, రౌడీలు, బ్లేడ్ బ్యాచ్ లు ఉండవు, ప్రజలను ఇబ్బందులు పెట్టే అసాంఘిక శక్తులను కట్ డ్రాయర్లపై ఊరేగిస్తామని లోకేష్ చెప్పారు.

# కుల, మతాల పేరుతో విధ్వంసం

## ఇదే జగన్ అజెండా అని మండిపడ్డ లోకేష్

- రాష్ట్రాన్ని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారని ఆగ్రహం
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదమని స్పష్టీకరణ
- మంగళగిరిలో జోరుగా యువనేత ఎన్నికల ప్రచారం



మంగళగిరి (చైతన్యరథం): స్వార్థ రాజకీయాల కోసం సమాజాన్ని కుల, మతాల పేరుతో చీల్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేయడమే జగన్మోహన్‌రెడ్డి అజెండా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రజావేదిక కూల్చివేతతో జగన్ విధ్వంస పాలన మొదలైందన్నారు. కులముద్ర వేసి రాజధాని అమరావతిని నాశనం చేశారు. కోవిడ్ సమయంలో కోవ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచానికి తెలుగోడి సత్తాచాటిన భారత్ బయోటెక్ పై కూడా కులముద్ర వేశారు. దీంతో ఏపీలో రూ. 1200 కోట్లతో యూనిట్ పెట్టాలనుకున్న ఆ సంస్థ ఒడిశాకు వెళ్లిపోయింది. జగన్ వినాశకర చర్యల కారణంగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాకపోగా, ఇక్కడి పరిశ్రమలు కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. మన బిడ్డలు ఉద్యోగాల కోసం తమిళనాడు, బెంగళూరు, కర్నాటక వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. అభివృద్ధి చేయడం చేతగాని జగన్ ఏపీని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేశారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడిన జగన్ ఎక్కడా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. విశాఖలో రుషికొండను బోడి గుండుచేసి రూ.500కోట్లతో ప్యాలెస్ మాత్రం కట్టుకున్నాడు. అమరావతి రాజధానిని కొనసాగించి ఉంటే 5లక్షలమందికి ఉపాధి అవకాశాలు లభించేవి. జగన్ విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లింది. అభివృద్ధి అంటే కూల్చివేతలు కాదని లోకేష్ దుయ్యబట్టారు.

### రాష్ట్ర భవిష్యత్‌ను దెబ్బతీసిన జగన్

2014లో జరిగిన రాష్ట్ర విభజన ఆంధ్రులు కోరుకున్నది కాదు. కట్టుబట్టలతో బయటకు గెంటివేసిన పరిస్థితుల్లో ఆనాడు అందరినీ ఒప్పించి చంద్రబాబు అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టారు. దీనికి జగన్ కూడా సంపూర్ణ మద్దతు తెలిపారు. 99శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు. రాజధాని డిజైన్, మాస్టర్ ప్లాన్ కోసం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడ్డారు. పనులు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఒక్కఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ 5 కోట్లమంది ప్రజల భవిష్యత్తును దెబ్బతీశారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఎన్నికల తర్వాత రాజధాని అమరావతిని పూర్తిచేసి తీరుతాం. ఆ రోజుల్లో చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లో సైబర్ టవర్స్ కడితే కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఎగతాళి చేశారు, నేడు హైదరాబాద్ ఐటీ పరిశ్రమ వల్ల 10లక్షల మంది యువత ఉపాధి పొందుతున్నారు.

విజనరీ నాయకుడికి, విధ్వంస పాల కుడికీ తేడాను యావత్ రాష్ట్రప్రజలు గమనించాల్సి ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేయాల్సి ఉంది. తొలిఏడాదిలోనే కేజీ టు పీజీ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తాం. నైపుణ్యంతో కూడిన విద్యను అందించి యువతకు ఉపాధి అవకా శాలు మెరుగుపరుస్తాం. అభివృద్ధి, సంక్షేమాలను బ్యాలెన్స్ చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తాం. గతంలో జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పి నమ్మించినంతగా మేం వాస్తవాలను ప్రజలకు చెప్పలేకపోయాం, ఇది కచ్చితంగా మా బలహీనతేనని యువనేత లోకేష్ చెప్పారు.

# చేసిన మంచి చూసి ఆశీర్వదించండి: లోకేష్



- మంగళగిరికి పరిశ్రమలు రావని ఆర్కే చెప్పడం హాస్యాస్పదం
- పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది

తాడేపల్లి(చైతన్యరథం): ప్రజలకు సేవచేయాలని మంగళగిరి వచ్చా, గత ఎన్నికల్లో ఓడిపోయినా 4 సంవత్సరాల 11 నెలలుగా ప్రజల వెన్నంటే ఉండి సేవలందిస్తున్నానని, తాను చేసిన మంచిపనులు చూసి తనను గెలిపించాలని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు యువనేత నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులతో సోమవారం యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే ఆర్కే, ఎన్నికలు రావడంతో నిన్న ఒక అపార్ట్‌మెంటుకు వెళ్లి మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు, ఐటీ సంస్థలు రావని చెబుతున్నారని మండిపడ్డారు. ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉందా? కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయి, గత ప్రభుత్వ హయాంలో మేం ఐటీ పరిశ్రమలు ఎలా తెచ్చాం? ఎన్నికల తర్వాత ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. శాసనసభ్యుడికి ముందుచూపు ఉండాలి. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్ కి పరిశ్రమలు, ఐటీ సంస్థలు తీసుకువచ్చా. ఆదివారం టిడ్కో ఇళ్ల వద్ద ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడ ఐటీ పార్క్ లో ఏర్పాటుచేసిన ఐటీ పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశా. ఆర్కే చేతగాని చర్యల కారణంగా మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి నెలకొంది. రానున్న కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారతదేశంలోనే గోల్డ్ హబ్‌గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆర్కేలదే!

మంగళగిరిలో లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారు.కూల్చివేతలకు పేటెంట్ హక్కు సీఎం జగన్, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిలదే. తాడేపల్లిలోని జగన్ ఇంటివద్ద, ఆత్మకూరు, ఇప్పటం గ్రామల్లో పేదల ఇళ్లు ఎవరు కూల్చారో చెప్పాలి. వైకాపా నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలి. గత 25 ఏళ్లుగా రెండు కుటుంబాలకు అధికారం ఇచ్చారు. నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10 శాతం కూడా గెలిచినవారు చేయలేదు. మంగళగిరిలో సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని 25మగ్గాలతో వీవర్స్‌శాల ఏర్పాటుచేశాం. మంగళగిరిలో బ్లాక్ డెవలప్‌మెంట్ విధానంలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తాం. భూగర్భ డ్రైనేజీ, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలి. దేశంలోనే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



### యువనేత ఎదుట అపార్ట్‌మెంట్ వాసుల విన్నపాలు

శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులు సమస్యలను చెబుతూ... తమ ప్రాంతంలో రిక్రియేషన్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు.తాడేపల్లి పట్టణంలో పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాద్‌లో కూడా ఈ స్థాయిలో పన్నులు లేవు, పన్నుల భారం తగ్గించాలి. దేశరక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడినవారి ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. యువనేత లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గంజాయి ముఠాల ఆటకట్టిస్తాం. గంజాయిపై ఇప్పటికే ప్రధాని, హోంమంత్రికి లేఖరాశా. రోడ్లు, తాగునీటి వసతి, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.గతఎన్నికల్లో ఓడిన చోటే గెలిచి నన్ను విమర్శించే వారికి సమాధానం చెబుతానని లోకేష్ అన్నారు. జనసేన ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... అమరావతిని నాశనం చేయడంతో ఒకతరం భవిష్యత్ నాశనం అయిందన్నారు. నేడు రాజధానిలో సెక్యూరిటీ ఆంక్షల మధ్య తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగ, ఉపాధి కోసం యువత పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోంది. పెట్టుబడులు వచ్చే పరిస్థితులులేవు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని విస్మరించారు. గత ఎన్నికల్లో ఓడినా లోకేష్ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం లోకేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





# ఆర్కే ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతారు?!

- మంగళగిరికి పరిశ్రమలు రావని చెప్పడానికి సిగ్గనిపించడం లేదా?
- అమితాబచ్చన్, కమలహాసన్ లుకూడా జగన్, ఆర్కేలకు సరిపోరు
- నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని లోకేష్ హామీ



మంగళగిరి (చైతన్యరథం): గత ఎన్నికల్లో గెలిచినోళ్లు నియోజకవర్గాన్ని గాలికొదిలేసి వెళ్లిపోయారు, గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరి నా సొంతమని భావించి ఇక్కడే ఉండి సేవ చేస్తున్నా, రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డలా నన్ను ఆదరించండి, మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని యువనేత నారా లోకేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా మంగళగిరి గండాలయ్యపేట, తాడేపల్లి ప్రకాష్‌నగర్, ఉండవల్లి ఎస్సీ కాలనీల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాలకు యువనేత హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఓడినా 5ఏళ్లుగా ప్రజలమధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అండగా నిలుస్తున్నా. యువగళానికి ముందు నేను మంగళగిరిలో పాదయాత్ర చేసి సమస్యలన్నింటినీ తెలుసుకున్నా. మంగళగిరికి పరిశ్రమలు రావని చెప్పడానికి ఎమ్మెల్యే ఆర్కేకి సిగ్గుగా లేదా? గత ప్రభుత్వ హయాంలో నేను తెచ్చిన ఐటీ కంపెనీలు కనపడటం లేదా? పదేళ్లలో ఒక్కరికి కూడా పట్టా ఇవ్వలేదు. కోర్టుకెళ్లి పట్టాలిప్పిస్తానని చెప్పి, కనీసం కేసు కూడా దాఖలు చేయలేదు. 25ఏళ్లుగా రెండు కుటుంబాలను మంగళగిరిలో గెలిపించినా ఇళ్లపట్టాలు ఇవ్వలేదు, తాగునీటి సౌకర్యం కల్పించలేదు. ఎన్నికల్లో ఓట్లకోసం కుల, మతాల పేరుతో చిచ్చుపెడతారు, మోసపుమాటలను నమ్మొద్దు. మంగళగిరికి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలిచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. గత ఎన్నికలకు ముందు టీడీపీ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారంటూ తప్పుడు ప్రచారం చేశారు. ఆత్మకూరు, ఇప్పటం, ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో ఇళ్లు కూల్చింది ఎవరు? ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని ప్రజలవద్దకు ఓట్లు అడుగుతారు? ఆరునెలల క్రితం ఇదే ఎమ్మెల్యే ఆర్కే నియోజకవర్గానికి సీఎం జగన్ నిధులు ఇవ్వలేదని, ఇళ్లపట్టాలు కూడా ఇవ్వకపోవడంతో రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఎన్నికలు రావడంతో మళ్లీ నాటకాలు మొదలెట్టారని లోకేష్ దుయ్యబట్టారు.

### వాళ్లిద్దరూ మహానటులు

ముఖ్యమంత్రి జగన్.. అమితాబచ్చన్‌ను మించిన మహానటుడు, ఎమ్మెల్యే ఆర్కే ఎదుట కమలహాసన్ కూడా సరిపోడు. రాజకీయ ప్రయోజనం కోసం బాబాయిని గొడ్డలివేటుతో లేపేసి, నింద మాపైనెట్టి నాటకాలు ఆడారు. అయిదేళ్ల తర్వాత వివేకా కూతురు మీడియా ముందుకు వచ్చి అసలు నిజం చెప్పింది. 2019 లో ఒక్కఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ ప్రజల బతుకులను ఛిద్రం చేశారు. సంక్షేమం పేరుతో పదిరూపాయలు ఇచ్చి, పన్నుమీద పన్నులతో వంద లాగేస్తూ జనం నడ్డివిరిచారు. గత ప్రభుత్వం అమలు చేసిన 100 సంక్షేమ పథకాలను రద్దుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించి ఆయా వర్గాలకు తీరని ద్రోహం చేశారు. కుర్చీల్లేని కార్పొరేషన్లు పెట్టి వారిసంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదు. యువగళంలో 3132 కి.మీ.ల సుదీర్ఘ పాదయాత్ర చేసి నా దృష్టికి వచ్చిన సమస్యలను అధినేతకు చెప్పా. వాటన్నింటినీ పరిశీలించాక పేదలకు అండగా నిలిచేందుకు సూపర్-6 పథకాలను ప్రకటించారు. చంద్రబాబునాయుడు, పవనన్న ఓట్లు ఇక్కడే ఉన్నాయి. వారి ద్వారా నిధులు తెచ్చి నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తా. గండాలయ్యపేటలో 3 ప్రధాన సమస్యలు నా దృష్టికి వచ్చాయి. దశాబ్దాల తరబడి ఇక్కడ ఎండోమెంట్ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు లేవు. కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించి, అధికారంలోకి వచ్చిన 24నెలల్లో పట్టాలు అందజేస్తాం. కొండ పోరంబోకు, అటవీ భూముల్లో నివసించే వారికి కూడా పట్టాలిచ్చే బాధ్యత నాది. ఇక్కడ ప్రజలు బిందెలతో దూరప్రాంతానికి వెళ్లి మంచినీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### లోకేష్ దృష్టికి సమస్యల వెల్లువ

మంగళగిరి గండాలయ్యపేట వాసులు లోకేష్ కు సమస్యలు చెబుతూ... దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా తమకు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆర్కే పట్టాలిప్పిస్తామని చెప్పి మళ్లీ కన్పించలేదు. మా ప్రాంతంలో చాలామందికి రేషన్ కార్డులు, పక్కా ఇళ్లులేవు. పూరిగుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నాం. వర్షంవస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా ప్రాంతంలో చదువుకున్న యువతకు కంప్యూటర్ శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి అల్లరిమూకల బెడద నివారించాలని కోరారు. ప్రకాష్ నగర్ వాసులు సమస్యలను చెబుతూ రోడ్డు విస్తరణలో తమకు జీవనాధారంగా ఉన్న బడ్డీకొట్లు తొలగించారు, ఇళ్లపట్టాలిచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేవు. రెండురోజులకు ఒకసారి తాగునీరు అరకొరగా వస్తోంది. రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలి. యువత గంజాయికి బానిసలవుతున్నారు, గంజాయిని అరికట్టాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... సింహాచలం భూముల మాదిరిగా ఎండోమెంట్స్ భూముల్లో నివసించే వారి సమస్యను పరిష్కరిస్తాం. తాత ఎన్టీఆర్ స్ఫూర్తితో దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి పట్టాలిప్పిస్తా. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గంజాయిని అరికడతామని హామీ ఇచ్చారు.

# అంబేద్కర్‌ను అవమానించి విగ్రహాలు పెడతారా?



- విదేశీ విద్య పథకానికి తిరిగి అంబేద్కర్ పేరు పెడతాం
- ఉండవల్లి రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్

తాడేపల్లి(చైతన్యరథం):రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారు, అంబేద్కర్‌ను అవమానిస్తూ ఆయన పేరిట ఉన్న విదేశీ విద్య పథకం పేరును జగనన్న విదేశీవిద్యగా మార్చేశారు, అంబేద్కర్‌ను అవమానించి విగ్రహాలు పెడితే సరిపోతుందా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉండవల్లి దళితవాడలో సోమవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీవిద్య పథకానికి తిరిగి అంబేద్కర్ పేరుపెడతామని చెప్పారు. విధ్వంసంతో జగన్ రెడ్డి పాలన మొదలైంది. అధికారంలోకి వచ్చాక మంగళగిరికి పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. రాజధాని పనులు కొనసాగిస్తామని లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ... మా ప్రాంతంలో డ్రెయిన్లు నిర్మించాలి, ఇళ్లులేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి, రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. చదుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మా ప్రాంతంలో తాగునీటి కోసం గ్రామస్థులు సొంత నిధులతో మోటారు ఏర్పాటుచేసుకుంటే అధికారులు వేధిస్తున్నారని వాపోయారు. దీంతో మోటారు పెట్టాలని, ఎవరు అడ్డువస్తారో చూస్తానని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు. ఉండవల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రెనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తామని యువనేత హామీ ఇచ్చారు.







# ఇంటివద్దనే సకాలంలో పింఛన్ అందించాలి

## ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సీఎస్‌కు టీడీపీ నేతల వినతి

- ఏ ఒక్కరికి పింఛన్ రాకపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- పెన్షన్ డబ్బులను కాంట్రాక్టర్లకు మళ్లించి కమీషన్లు కాజేసిన ద్రోహి జగన్ రెడ్డి
- జగన్‌రెడ్డి స్వార్థ రాజకీయానికి వాలంటీర్లు, పెన్షన్‌దారులు బలి



అమరావతి(చైతన్యరథం): వృద్ధులకు ఇంటివద్దనే పింఛన్ పంపిణీ చేసే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.ఎస్.జవహర్‌రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతిలోని సచివాలయంలో సీఎస్‌ను కలిసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల టీడీపీ నేతలు వినతిపత్రం అందించారు. రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశంపైనా, చంద్రబాబుపైనా దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడారు.

### దొడ్డి దారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న జగన్‌రెడ్డి: వర్ల రామయ్య

ఓడిపోతున్నానని జగన్‌రెడ్డికి అర్థమైపోయిందని అందుకే తప్పుడు దారుల్లో గట్టెక్కాలని, తెలుగుదేశం పార్టీపై, చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకు వచ్చేందుకు జగన్‌రెడ్డి కుయుక్తులు పన్నుతున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని ఎన్నికల కమిషన్ గ్రహించింది. అందుకే ప్రత్యామ్నాయ మార్గాలతో లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయానికి చంద్రబాబుకి ఏమిటి సంబంధం? చంద్రబాబు కింద కేంద్ర ఎన్నికల సంఘం పని చేస్తోందా? దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోంది. పింఛను రాకపోతే చంద్రబాబే బాధ్యుడని బుద్ధి లేని ముఖ్యమంత్రి అంటున్నాడు. అవ్వాతాతల్లో ఏ ఒక్కరికి పింఛన్ రాకపోయినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. లబ్ధిదారులందరికి పింఛను అందేటట్లుగా చూడాల్సింది ప్రభుత్వమే. వాస్తవానికి పింఛన్లు ఇవ్వడానికి ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవు. ఉన్న డబ్బంతా హుటాహుటిన సొంత కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి దోచి పెట్టాడు. వృద్ధులకు పింఛను ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయా లేవా అని సీఎస్‌ను అడిగాం. ప్రభుత్వ ఖజానాలో ఉన్న డబ్బును కమీషన్ల కోసం సొంత కాంట్రాక్టర్లకు, జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి ఇవ్వడం సరి కాదు. అవి అవ్వాతాతల పింఛన్ డబ్బులు. వారికే ఇవ్వాలి. నాడు రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2 వేలు చేసింది చంద్రబాబే. మరలా అధికారంలోకి రాగానే పింఛను రూ.4 వేలకు పెంచి, నేరుగా అవ్వాతాతల ఇంటికి వచ్చి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీది. ఇప్పుడు వృద్ధులను సచివాలయాలకు ఎండలో వచ్చి పింఛను తీసుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. అలా కాకుండా ఇంటికే వెళ్ళి పింఛను పంపిణీ చేయాలని సీఎస్‌ను డిమాండ్ చేశాం. పెన్షన్‌దారులెవ్వరూ భయపడాల్సిన పని లేదు. కచ్చితంగా మీ ఇంటికే వచ్చి పింఛను ఇస్తారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని పెన్షన్‌దారులు ఎవ్వరూ నమ్మవద్దు. తప్పుడు వార్తలు ప్రచారాలు చేస్తున్న వైసీపీ అధికారిక ట్విట్టర్ ఖాతాపై చర్యలు తీసుకోవాలి. వైసీపీ సోషల్ మీడియాలో చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఎస్ జవహర్ రెడ్డికి ఫిర్యాదు చేశాం. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్ళి 5వ తేదీలోపు ప్రభుత్వ ఉద్యోగుల చేత పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సీఎస్‌ను కోరాం. సీఎస్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు, సెర్ప్‌కు ఆదేశాలిస్తానని చెప్పారని అని రామయ్య తెలిపారు.

### పింఛను మొదలు పెట్టిందే టీడీపీ: తెనాలి శ్రావణ్ కుమార్

ఏ విషయాన్నైనా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడంలో వైసీపీ పీహెచ్‌డీ చేసిందని తాడికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ ఎద్దేవా చేశారు. వాలంటీర్లందరూ మన కార్యకర్తలే...మన పార్టీ కోసమే పని చేయాలని మొదటి నుంచి అధికార పార్టీ నాయకులు చెబుతూనే ఉన్నారు. అలానే కొంతమంది మినహా మిగిలిన వాలంటీర్లు వైసీపీకి అనుకూలంగా పని చేసి నేడు సస్పెండ్ అయ్యి ఇంట్లో కూర్చున్నారు. ఇవన్నీ ఎన్నికల కమిషన్ గమనించింది. అందుకే వాళ్ళతో పెన్షన్ పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశాలిచ్చింది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ పంపిణీలో ప్రత్యామ్నాయ విధానాలు చూడాల్సిన బాధ్యత సీఎస్‌పై ఉంది. గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల చేత ఇంటింటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయించవచ్చు. ప్రతీ సచివాలయ ఉద్యోగి 40 పెన్షన్ల చొప్పున ఒక్క పూటలోనే పంపిణీ చేయవచ్చు అనే విధానాన్ని సీఎస్‌కు తెలుగుదేశం పార్టీ సూచించింది. ఈ రోజు పింఛను డబ్బులు పడకపోవ దానికి తెలుగుదేశంపార్టీకి ఎటువంటి సంబంధం లేదు. తెలుగురాష్ట్రాల్లో అసలు పింఛను మొదలు పెట్టింది తెలుగుదేశం పార్టీనే. పింఛను పెంచుకుంటూ పోయింది తెలుగుదేశం పార్టీ. అధికారంలోకి రాగానే రూ.2 వేలు ఉన్న పెన్షన్‌ను ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు చేయకుండా 5 సంవత్సరాలు సాగదీసి ఎన్నికలొస్తున్నాయని చివర్లో రూ.3 వేలు చేసి పింఛనుదారులను జగన్ మోసం చేశాడు. ఈ అంశాలను పక్కన పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలపై అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా పింఛను పంపిణీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీఎస్‌ను కోరామని శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వర్ల కుమార్‌రాజా, జులకంటి బ్రహ్మానందరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, బొడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, గల్లా మాధవి, పార్టీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, బుచ్చి రాంప్రసాద్, నాదెండ్ల బ్రహ్మం, చిట్టాబత్తిన చిట్టిబాబు, కోడూరు అఖిల్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ లబ్ధి కోసం జగన్ డ్రామాలు - నెట్టెం రఘురాం

రాజకీయ లబ్ది కోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను జగన్‌రెడ్డి వాడుకుంటున్నాడని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురాం విమర్శించారు. బుద్ధి లేకుండా వృద్ధులను ఎండల్లో సచివాలయాలకు వచ్చి పింఛను తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారని దుయ్యబట్టారు. వాలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయించవద్దని ఈసీ చెప్పింది తప్ప.. ఇంటికి వెళ్ళి ఇవ్వొద్దని చెప్పలేదు. కానీ చంద్రబాబే పింఛను పంపిణీ ఆపించాడని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కచ్చితంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూసి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల చేత ఇంటింటికి వెళ్ళి అవ్వా తాతలకు పింఛను పంపిణీ చేయించాలని రఘురాం డిమాండ్ చేశారు.

### జగన్ నీచ రాజకీయాలు: ఆనందబాబు

బాబాయిని చంపి ఆ నేరాన్ని చంద్రబాబుపై మోపి గత ఎన్నికల్లో లబ్ధి పొందిన జగన్ రెడ్డి నేడు అవ్వాతాతలను అడ్డం పెట్టుకొని రాజకీయ కుట్రలకు తెర లేపాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద బాబు విమర్శించారు. అవ్వాతాతలకు పింఛను పంపిణీ చేయకుండా చేసి ఆ నిందను చంద్రబాబుపై మోపి రాజకీయ లబ్ధి పొందాలని జగన్ చూస్తున్నాడని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ రోజు పింఛను రాకపోవడానికి కారణం చంద్రబాబునాయుడే అని ఆరోపిస్తున్న వైసీపీ నాయకులకు బుద్ధి ఉందా అని మండిపడ్డారు. వాలంటీర్ల చేత పింఛను పంపిణీ చేయొద్దని ఈసీ ఉత్తర్వులు ఇవ్వటానికి 2రోజుల ముందే 3వ తేదీన పింఛను ఇస్తామని సాక్షి పత్రికలో వేశారు. నేడు సచివాలయ ఉద్యోగుల చేత ఇంటివద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేయవచ్చు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 40 పింఛన్లు చిత్తశుద్ధితో పంపిణీ చేస్తే రెండు గంటల్లో పింఛన్ దారులందరికీ ఇవ్వొచ్చు. కానీ ఏదోరకంగా పింఛను పంపిణీ ఆలస్యం చేసి పెన్షన్‌దారులను ఇబ్బంది పెడదామని వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. ఆ ఉచ్చులో మీరు పడద్దని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీఎస్‌ను కోరాం. 3వ తేదీ నుంచి పింఛను పంపిణీ మొదలు పెడతామని ఆయన చెప్పారు. కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని మేమనుకుంటున్నాం. అలా జరగకపోతే ప్రభుత్వ తప్పిదాలను ఎన్డీఏ నేతలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగడతారని ఆనంద బాబు స్పష్టం చేశారు.

# ఇంటివద్దే పింఛన్‌కు ఇబ్బంది లేదు

## సీఎస్‌కు చెప్పిన కలెక్టర్లు

అమరావతి: లబ్ధిదారులకు పింఛన్ ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేయాలంటూ టీడీపీ నేతలు చేసిన డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి కొంచెం తలొగ్గినట్టే కనపడుతోంది. ఈ నెల 5 లోపు రాష్ట్రంలో పెన్షన్ పంపిణీ పూర్తి చేసేలా చూడాలని టీడీపీ నేతలు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడతామని టీడీపీ నేతలకు సీఎస్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చినట్లుగానే పింఛన్ల పంపిణీపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయవచ్చని పలువురు కలెక్టర్లు సూచించారు. వారంలో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి పంపిణీకి ఇబ్బంది లేదని, నగరాలు, పట్టణాల్లో కొంచెం కష్టతరమవుతుందని చెప్పారు. ఒకవేళ గ్రామ, వార్డు సచివాలయాల వద్దే పంపిణీ చేస్తే... అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కొందరు కలెక్టర్లు సీఎస్‌కు వివరించారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న సీఎస్ పింఛన్ల పంపిణీపై మార్గదర్శకాలు సిద్ధం చేస్తామని చెప్పారు.

# "కదలరా తెలుగోడా కదలిరా" ఆల్బమ్‌ని ఆవిష్కరించిన టీడీపీ నేతలు



విజయవాడ(చైతన్యరథం): టీడీపీ 42వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయణరావు రూపొందించిన "కదలరా తెలుగోడా కదలిరా" అనే పాటల ఆల్బమ్‌ని టీడీపీ నేతలు టీడీ జనార్ధన్, వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. విజయవాడ బందర్ రోడ్ లోని గేట్ వే హోటల్ (వివంత) లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ... ఈ పాటలు అద్భుతంగా ఉన్నాయన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలన అరాచకం మొత్తాన్ని 5 నిమిషాల పాటల్లో అద్భుతంగా వివరించారు. జగన్ రెడ్డి పాలన లోని అరాచకాలు, దౌర్జన్యాలు ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఈ పాటలు రూపొందించారు. మరో వైపు వైసీపీ పాలనలో దగా పడి, గాడి తప్పిన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవసరాన్ని చక్కగా వివరించారన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ....వైసీపీ ప్రభుత్వం కళాకారులు, రచయితలపై కక్షసాధింపులకు పాల్పడుతోందన్నారు. కళాకారులపై కూడా అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాకారులకు అండగా ఉంటామని చెప్పారు. పొలిట్‌బ్యూరోసభ్యుడు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని, అన్ని వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఈ పాటల్లో కనిపిస్తున్నాయన్నారు. వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాచర్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... సమాజాన్ని చైతన్యం చేసే శక్తి పాటలకు ఉందని, ఈ పాటలు టీడీపీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిని చిట్టిబాబు, బుచ్చి రాంప్రసాద్, శంకర్ నాయుడు, వల్లూరి కిరణ్, టీడీపీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయాలంటే మంచి మనసు కూడా ఉండాలి ఆర్కే!!

ప్రజాసేవ చేయాలంటే అధికారం ఒక్కటే సరిపోదు... పదిమందికి సాయపడాలన్న మనసు కూడా ఉండాలి. తాడేపల్లికి చెందిన ఈ దివ్యాంగ సోదరుడి పేరు కోడె కోటేశ్వరరావు.



సొంతకాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకుంటానంటే కొద్ది నెలల క్రితం తోపుడుబండి ఇచ్చాను. ఇలాంటి వేలాది మందికి గత అయిదేళ్లుగా నేను చేయూతనిచ్చా. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు ఇచ్చా. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామంటే ట్యాంకర్లు ఏర్పాటుచేశా. 29సంక్షేమ పథకాల ను అయిదేళ్లుగా సొంత నిధులతో అమలుచేస్తున్నా. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే నేను చేసిన పనుల్లో పదోవంతైనా సాయం చేశారా? మీరు చేసింది ఏమిటంటే ముఖ్యమంత్రి ఇంటివద్ద ఇరుకుగా ఉందని పేదల ఇళ్లు కూల్చేశారు. ఇప్పటం, ఆత్మకూరు లో రోడ్డు విస్తరణ పేరుతో బుల్డోజర్లను పంపి పేదల బతుకులను రోడ్డు పాల్జేశారు. సేవచేయడమంటే కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవడం, పైసాపైసా కూడబెట్టి కట్టుకున్న పేదల గూళ్లు కూల్చివేయడం కాదు కరకట్ట కమలహాసన్!!

– నారా లోకేష్,
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి.



# అభివృద్ధి చేయడానికే వచ్చా... ఆదరించండి!

- చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్
- తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ భేటీ

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధిచేయాలనే ఉద్దేశంతోనే మీ ముందుకు వచ్చా, తనను ఆశీర్వదించి సమగ్రాభివృద్ధికి సహకారం అందించాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత నవులూ రుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మంగళగిరి ఆటో నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదెపు శివనాగేశ్వరరావును కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయ న యువనేత ఎదుట ప్రస్తావించారు. లోకేష్ స్పంది స్తూ... యువగళం పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యా ప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షం



గా చూశాను..ప్రత్యేకించి మంగళగిరిలో చేనేత సమస్య లపై నాకు పూర్తి అవగాహన ఉంది.. చేనేతలను ఆదు కునేందుకు వీవర్స్‌శాలను ఏర్పాటుచేశా. టాటా సంస్థ తో ఒప్పందం చేసుకుని మార్కెటింగ్, డిజైనింగ్ సహకా రం అందిస్తున్నా. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ రద్దు చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు. మంగళగిరిలో చేనేతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పేదరికం నుంచి బయటకు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఉండవల్లికి చెందిన ప్రముఖుడు గాదె పోలయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాపులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో ఉండవల్లి ప్రాంత ప్రజల ఇబ్బందులను యువనేత దృష్టికి తెచ్చారు. కృష్ణానది చెంతనే ఉన్నా ఇక్కడి ప్రజలు నీటికి ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కొండవాలు ప్రాంతాల్లో ఏళ్లతరబడి నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పంది స్తూ... రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కాపు కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి బలోపేతం చేస్తామని, కాపు విద్యార్థుల విద్య, ఉపాధి అవకాశాల మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. కొం డవాలు ప్రాంతాల్లో నివసించే వారికి పట్టాలు ఇస్తా మని, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయిద్వారా తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పా రు. చివరకు ఉండవల్లికి చెందిన మరో ప్రముఖుడు పల్లప్రోలు నాగిరెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను నాగిరెడ్డి యువనేత దృష్టికి తెచ్చారు. మంగళగిరి ప్రజ లతో మమేకమై అయిదేళ్లుగా చిత్తశుద్ధితో సేవలంది స్తున్నానని,రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డలా తనను ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.













## పట్టపగలు.. నడివీధిలో కత్తుల ప్రదర్శనా!

**చట్టాలు, పోలీసుల భయం లేకుండా పోయిందన్న లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలను కాపాడటంలో జగన్ సర్కారు విఫలమైందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం ఆరోపించారు. వైజాగ్ సిటీలో రౌడీ మూకలు రెచ్చిపోతున్నా అదుపు చేయలేకపోవడమే దీనికి ఉదాహరణ అని చెప్పారు. ఈ మేరకు సోమవారం లోకేష్ ఓ వీడియోను ఎక్స్‌లో పంచుకున్నారు.

పట్టపగలు, నడిరోడ్డుపైన రౌడీలు రెచ్చిపోతూ కత్తులను బహిరంగంగా ప్రదర్శిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో క్రిమినల్ గ్యాంగులకు చట్టాలన్నా, పోలీసులన్నా భయం లేకుండా పోయిందని, ప్రభుత్వ అసమర్థతే దీనికి కారణమని లోకేష్ దుయ్యబట్టారు. అధికార పార్టీ ఇలాంటి రౌడీలను పెంచి పోషిస్తోందని, తద్వారా రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని ప్రయత్నిస్తోందని లోకేష్ మండిపడ్డారు.

చైతన్యరథం

# స్పాట్ అడ్మిషన్ల పేరుతో ఎన్నికల ప్రచారం

- ప్రభుత్వ లెక్చరర్ల జీవితాలతో చెలగాటం
- విద్యా వ్యవస్థనూ వదలని జగన్‌రెడ్డి
- వైసీపీ కార్యకర్తలా పనిచేస్తున్న ప్రవీణ్ ప్రకాష్
- టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ

అమరావతి, చైతన్యరథం: వాలంటీర్లతో ఎన్నికల ప్రచారం చేయించుకోవాలన్న జగన్‌రెడ్డి కుతంత్రాన్ని ఎన్నికల సంఘం అడ్డుకోవడంతో ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేశారని, ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్లను ఉపయోగించుకోవాలని కుట్ర చేశారని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ల పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్లను ఇంటింటికి పంపి విద్యా రంగంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని ప్రచారం చేయించబోతున్నారని తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా అడ్మిషన్లు చేయవద్దని ప్రయివేట్ సంస్థలను ఆదేశించే ప్రభుత్వం తాను మాత్రం ఏప్రిల్ 1 తేదీ నుండి మే 1వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు చేయాలని ఉత్తర్వులు ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. గత ఏడాది మే 15వ తేదీ తర్వాత అడ్మిషన్లు చేపట్టారని, కానీ ఈ ఏడాది మాత్రం స్పాట్ అడ్మిషన్ల పేరుతో లెకర్చర్ల చేత ఎన్నికల ప్రచారం చేయించబోతున్నారని, దీనికి కారకుడైన ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాశ్ వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారంటూ ప్రభుత్వ లెక్చరర్లపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటే వారి భవిష్యత్తు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. మే 13వ తేదీన ఎన్నికలు ముగిసిపోయితా కాబట్టి ఆ తర్వాతనే స్పాట్ అడ్మిషన్లు ప్రారంభించాలని, దీనికి అనుగుణంగా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్లే లేరని, ఆ విషయాలను పట్టించుకోని జగన్‌రెడ్డి, ప్రవీణ్ ప్రకాశ్ ప్రభుత్వ లెక్చరర్లను మాత్రం ఎన్నికల ప్రచారానికి వాడుకోవాలనే దుర్బుద్ధిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది ఒకటో నుండి పదో తరగతి



వరకు విద్యార్థులకు టెక్స్ట్‌బుక్స్‌ను ప్రింటి చేసే బాధ్యత 600 కోట్ల రూపాయలకు పాత కాంట్రాక్టర్లకే ఇచ్చి దోచుకున్నారని విమర్శించారు. దాని మీద జగన్ బొమ్మ కొనసాగిస్తున్నారని, అదే విధంగా విద్యా కానుక కిట్లపైన జెవికె అని ముద్రిస్తున్నారని, ఇవి ఎన్నికల నియమావళికి విరుద్ధమని చెప్పారు.

ప్రతి ఏటా డీఎస్సీ, నాడు-నేడు పనులు, వారం రోజుల్లో సీపీఎస్ రద్దు, పార్ట్‌టైమ్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తానని నమ్మించి జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడని, తీరా వచ్చాక విద్యారంగంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రెండు సార్లు డీఎస్సీ వేసి 18 వేల పోస్టులను భర్తీ చేసిందని, కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదని తెలిపారు. డీఎస్సీలు నిర్వహించడం, ఉపాధ్యాయులను నియమించడంలో టీడీపీ ప్రభుత్వం ట్రెండ్‌సెట్ చేసిందని, మొత్తంగా టీడీపీ ప్రభుత్వం లక్షా 70వేల మంది ఉపాధ్యాయులను నియమించిం దని చెప్పారు. చంద్రబాబు పాలనా కాలంలో విదేశీ విద్యా దీవెన కింద బడుగు బలహీన వర్గాలు 4,200 మంది లబ్ధి పొందారని, కానీ జగన్‌రెడ్డి ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఏఎస్ రామకృష్ణ విమర్శించారు.

## దేశవ్యాప్తంగా 2వ స్థానంలో
# ట్రెండింగ్‌లో పెన్షన్ దొంగ జగన్

*- నాలుగో స్థానంలో 'జగన్ ఫూల్డ్ ఆంధ్రప్రదేశ్*

అమరావతి: వృద్ధులకు పింఛన్ల పంపిణీలో జగన్ ప్రభుత్వ మోసాన్ని నెటిజన్లు ఏకేస్తున్నారు. జగన్‌రెడ్డి కావాలనే అవ్వాతాతలను మండు టెండల్లో ఇబ్బంది పెడుతున్నారని విమర్శిస్తున్నారు. పెన్షన్ దొంగ జగన్ చూవఅంఱశీఅంణశీఅస్త్రుఙీుస్త్రుఅ హష్ ట్యాగ్..ఎక్స్‌లో దేశవ్యాప్తంగా 2వ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వేల కోట్ల బిల్లులు సొంత వారికి చెల్లించుకుని.. ఇంట వద్దకు పెన్షన్ వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా అవ్వాతాతలని ఇబ్బంది పెట్టిన జగన్‌కుట్ర బయటపడింది అంటూ ట్వీట్లు వేస్తున్నారు. అదే విధంగా ఏప్రిల్ ఫస్ట్ రోజున జగన్ మొత్తం ఏపీనే ఫూల్ చేశారంటూ నెటిజన్లు ఎక్స్‌లో కామెంట్లతో హోరెత్తించారు. జగన్ ఫూల్డ్ ఆంధ్రప్రదేశ్ హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో నాలుగో స్థానంలో ట్రెండ్ అయింది.

# జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్..

*అవనిగడ్డ టిక్కెట్ ఆయనకేనా?*



పిఠాపురం: మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్ జనసేనలో చేరారు. సోమవారం పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో బుద్ధప్రసాద్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుద్ధప్రసాద్‌కు పవన్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. అధికారికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికి తాము చేసిన కృషిని ఎన్నోసార్లు పవన్ మెచ్చుకున్నారని తెలిపారు.

కాగా.. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ - బీజేపీ పొత్తులో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించారు. దీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. ఏపీలో టీడీపీ - బీజేపీలతో పొత్తు కారణంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే 19 అసెంబ్లీ స్థానాలకు, 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులతో జాబితా విడుదల చేసింది. ఇక అవనిగడ్డ, పాలకొండ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

# 60 ఏళ్లు దాటినవారికి ఎన్నికల విధులు వద్దు

*- ఈసీకి భూమిరెడ్డి లేఖ*

అమరావతి(చైతన్యరథం): 60సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పోలీసులను ఎన్నికల విధులనుంచి మినహాయించాలని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖలు రాశారు. 60ఏళ్లపై బడినవారు ఒత్తిడిని తట్టుకోలేరని లేఖలో రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే గుండె సంబంధిత వ్యాధి వున్న వారు, గర్భిణులను, చంటి పిల్లలు వున్న వారిని, కోవిడ్ బారిన పడి ఇబ్బంది పడిన వారిని కూడా ఎన్నికల విధులనుంచి మినహాయించాలని కోరారు.

# వైసీపీకి జంగా రాజీనామా

మాచర్ల: అధికార వైసీపీకి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సోమవారం రాజీనామా చేశారు. ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్ష పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు. ఆయన త్వరలో టీడీపీలో చేరనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ లేకుంటే 6వ తేదీ.. పల్నాడు జిల్లాలో జరిగే కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరనున్నారు. మరోవైపు జంగా కృష్ణమూర్తి వర్గమంతా ముకుమ్మడిగా వైసీపీకి రాజీనామా చేసింది. వారు కూడా నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరనున్నారు.

గురజాల ఎమ్మెల్యే వైసీపీ టికెట్‌ను జంగా కృష్ణమూర్తి ఆశించారు. కానీ మరొకరికి ఆ టికెట్‌ను ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేటాయించారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఇంకో వైపు బీసీ నేతగా మంచి పేరున్న జంగా కృష్ణమూర్తి.. నరసారావుపేట నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దింపనున్నారనే ఓ ప్రచారం సైతం ఇటీవల వరకు సాగింది. కానీ ఆ టికెట్ సైతం మరొకరికి ఇచ్చేశారు. అటు ఎంపీ, ఇటు ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించక పోవడంతో జగన్ పార్టీకి జంగా బై బై చెప్పినట్లు సమాచారం.

మరోపక్క టీటీడీ బోర్డ్ చైర్మన్ పదవిని జంగా కృష్ణమూర్తికి కట్టబెడతారంటూ ఓ ప్రచారం అయితే గట్టిగానే సాగింది. కానీ ఆ పదవిలో వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని నియమించారు. దాంతో జంగాతోపాటు ఆయన వర్గం సైతం తీవ్ర అసంతృప్తికి గురైందని తెలుస్తోంది. జంగా.. వైసీపీకి రాజీనామా చేయడానికి ఇది ఒక ముఖ్య కారణమని ఆయన వర్గం అభిప్రాయపడుతోంది.

# పింఛన్ల జాప్యంతో వృద్ధులకు వేధింపులు

- నెంబర్ వన్ ద్రోహి జగన్‌రెడ్డి
- నోరు పారేసుకుంటున్న పేర్ని నాని
- ధ్వజమెత్తిన కొల్లు

అమరావతి(చైతన్యరథం): ప్రజల గోడు పట్టకుండా జగన్‌రెడ్డి మెప్పు కోసం మాజీ మంత్రి పేర్ని నాని అవాస్తవాలు, అబద్ధాలే ఎజెండాగా నోరు పారేసుకుంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేసే వాలంటీర్లను కొనసాగిస్తామని, వారికి మెరుగైన భవిష్యత్ కల్పిస్తామని చంద్రబాబునాయుడు చెబితే వైసీపీ నేతలు ఎందుకు వణికిపోతున్నారని కొల్లు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా దొడ్డిదారిన కాంట్రాక్టర్లకు వేల కోట్లు బిల్లులు చెల్లించి పేదలకు పింఛన్ దూరం చేసిన ద్రోహి జగన్‌రెడ్డి కాదా? వృద్ధులకు 1వ తారీఖున అందాల్సిన పెన్షన్ జాప్యం కావడానికి నూటికి నూరుశాతం కారణం జగన్‌రెడ్డే. పేదల పాలిట శత్రువులా మారాడు. ఎటువంటి ఆసరా లేని వృద్ధులకు పింఛన్ ఇవ్వకుండా కష్టపెడుతున్న వైసీపీ నేతలకు ప్రజలు బుద్ధి చెప్పేరోజులు త్వరలోనే రానున్నాయి. పేదల భూములను



అన్యాక్రాంతం చేసి బడుగు, బలహీనవర్గాలపై అక్రమ కేసులు పెట్టిస్తున్న మరో ద్రోహి పేర్ని నాని. ప్రజల దృష్టి మళ్ళించేందుకు రోజుకో అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. పేర్ని నానీ.., జగన్ భజన తాడేపల్లి ప్యాలెస్‌లో చేసుకో. ఒక్క రోజైనా వాస్తవాలు మాట్లాడు. రూ.200 పింఛన్ రూ.2000 చేసింది, భవిష్యత్‌లో రూ.4000 ఇచ్చేది కూడా తెలుగుదేశంపార్టీనే. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల ద్వారా పింఛన్ నేరుగా ఇంటికి అందించే అవకాశం ఉన్నా రాజకీయ ప్రయోజనాల కోసం వయోవృద్ధులను వేధిస్తున్న వైసీపీ నేతలకు ప్రజలే త్వరలో ఇంటికి పంపుతారని కొల్లు హెచ్చరించారు.



# నన్ను, భద్రతా సిబ్బందిని బ్లేడ్లతో కోశారు

**పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు**

పిఠాపురం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సంచలన విషయాలు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గ నేతలతో సమావేశమైన పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తాను అందరినీ కలవాలని భావిస్తానని, అయితే ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కోసారి ప్రోటోకాల్ పాటించకపోతే సమస్యలు వస్తాయని అన్నారు. ఇటీవల తనను కలిసేందుకు ఎక్కువ మంది వచ్చినప్పుడు, వారిలో కిరాయి మూకలు కూడా చొరబడుతున్నాయని, సన్నటి బ్లేడ్లు ఉపయోగించి భద్రతా సిబ్బందిని కోసేస్తున్నారని, తనను కూడా కోశారని పవన్ వెల్లడించారు. మొన్న పిఠాపురంలో కూడా ఇది జరిగిందని తెలిపారు. అందువల్ల అందరినీ కలవలేకపోతున్నామని చెప్పారు. మన ప్రత్యర్థి పార్టీ పన్నాగాలు మీకు తెలుసు కాబట్టి, అందుకు తగినట్టుగా మనం జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది అని పవన్ కల్యాణ్ హితవు పలికారు.

# కవిత బెయిల్‌పై విచారణ 4కు వాయిదా

న్యూఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ ఈ నెల 4కు వాయిదా పడింది. కవిత తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. కవితకు మధ్యంతర బెయిల్, రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కోరారు. లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వటాన్ని ఈడీ వ్యతిరేకించింది. కవితకు మధ్యంతర, సాధారణ బెయిల్ రెండింటినీ వ్యతిరేకిస్తూ కౌంటర్ దాఖలు చేసింది. కాగా తీహార్ జైల్లో కవితకు ఇంటి భోజనం అందించేందుకు కోర్టు అనుమతించిది. ఇంటి భోజనంతో పాటు పుస్తకాలు, మెడిటేషన్ చేసుకునేందుకు జపమాల, షూ లకు అనుమతించింది.

## టూకీగా..



### జగన్‌కు నిరసన సెగ

బత్తలపల్లి: సత్యసాయి జిల్లా బత్తలపల్లిలో సీఎం జగన్‌కు బస్సుయాత్రలో సోమవారం నిరసన సెగ తగిలింది. జగన్ బస్సు బత్తలపల్లికి రాగానే గోపాల మిత్రలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వినతిపత్రం ఇచ్చేందుకు వారు యత్నించగా... సీఎం సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు అడ్డుకున్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని చెప్పి, మోసం చేశారని గోపాల మిత్రలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఇక చేసేదేం లేక జగన్ బస్సు దిగి వచ్చి... వినతిపత్రం తీసుకున్నారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 11 మంది వాలంటీర్లపై వేటు

తిరుపతి: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న వాలంటీర్లపై ఎన్నికల అధికారులు వరుసగా వేటు వేస్తున్నారు. ఇప్పటికే పలువురు వాలంటీర్లు విధులకు దూరం కాగా తాజాగా మరో 11 మందిని విధుల నుంచి తొలగించింది. తిరుపతి జిల్లా పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు గాను వీరిని విధుల నుంచి తొలగించినట్టు కలెక్టర్ జి. లక్ష్మి తెలిపారు. సస్పెండైన వారిలో ఏర్పేడు మండల పరిధిలో నలుగురు, నారాయణవనం మండల పరిధిలో ముగ్గురు, రేణిగుంట, పుత్తూరు పరిధిలో ఒక్కొక్కరు, బీఎన్ కండ్రిగ పరిధిలో ఇద్దరు ఉన్నారు.

### వైసీపీ ఎంపీ నందిగం సురేష్‌కు పరాభవం

బాపట్ల: వైసీపీ ఎంపీ నందిగం సురేష్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అంతా మా ఇష్టం.. మాకు ఎలక్షన్ కోడ్ వర్తించదు.. అన్న రీతిలో ప్రచారాన్ని నిర్వహించిన ఎంపీ సురేష్‌కు సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అద్దంకి నియోజక వర్గం పరిధిలోని బల్లికురవ మండలం, కొప్పెరపాడు గ్రామంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చర్చిలోకి పార్టీ జెండాలు, కండువాలతో ఎంపీ ప్రవేశించారు. నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డితో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించారు. ఇంతలోగా వైసీపీలోని మరో వర్గానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎంపీని, అభ్యర్థిని చర్చిలోనుంచి బయటకు వెళ్లిపోవాలని నినాదాలు చేశారు. ఎంపీ నచ్చజెబుతున్నా వారు వినలేదు. ఎంపీ సురేష్ ఎంత చెప్పినా లెక్కచేయని మహిళలు వెనక్కు తగ్గలేదు. దీంతో పరాభవానికి గురై ఎంపీ సురేష్ ఏం చేయాలో తెలియక అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### వైసీపీ అభ్యర్థులపై ఈసీకి ఫిర్యాదు

గుంటూరు: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైసీపీ అభ్యర్థులపై ఈసీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. పొన్నూరులోని చర్చిలో వైసీపీ అభ్యర్థుల ప్రచారం చేశారు. దీనిపై ఆ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర వీడియోలతో సహా ఈసీకి ఫిర్యాదు చేశారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య, పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళిపై ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైసీపీ తొత్తులైన అధికారులను..

# ఎన్నికల విధుల నుంచి తొలగించాలి

- పల్నాడు, నంద్యాల ఎస్పీలు, తిరుపతి కలెక్టర్ కోడ్ ఉల్లంఘిస్తున్నారు
- వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు కూటమి నేతల ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ)కి ముకేష్ కుమార్ మీనాకు కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ... కొంతమంది ప్రభుత్వ అధికారులు యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ప్రతిపక్షనేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డికి ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండే అర్హత లేదు. పల్నాడు పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీని గెలిపించి కానుకగా ఇస్తానని జగన్‌కి ఎస్పీ రవిశంకర్ రెడ్డి ప్రమాణం చేశారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. నంద్యాల ఎస్పీకి ఈసీ చివాట్లు పెట్టినా అతని వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. నంద్యాల జిల్లాలో టీడీపీ కార్యకర్తలపై ఎన్ని దాడులు జరిగినా ఎస్పీ పట్టించుకోవటం లేదు. మరోపక్క తిరుపతి కలెక్టర్ వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారు. వీరందరిని తొలగించాలని ఈసీని కోరాం. ఈ నెల 5వ తేదీ లోపు లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశించాలని సీఈవోను కోరాం, చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పింఛన్లు రావని సోషల్ మీడియాలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. దీనికి బాధ్యులైన వారందరినీ అరెస్ట్ చేయాలని కోరాం. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆగమేఘాలపై మంగళగిరి మున్సిపాలిటీకి రూ.70 కోట్లు విడుదల చేస్తూ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలపై లేని ప్రేమ ప్రత్యేకంగా మంగళగిరి మున్సిపాలిటీపై ఎందుకు? ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా జీవో ఎలా ఇస్తారు? ఈ జీవోను వెనక్కి తీసుకోవాలి. మంగళగిరిలో టీడీపీ యువనేత లోకేష్ గెలుపు ఖాయమైంది, అందుకే వైసీపీ ప్రభుత్వం అనైతిక చర్యలకు పాల్పడుతోంది. తొలగించిన 440 మంది వాలంటీర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. చర్చిలు, దేవాలయాల్లో వైసీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించటం ఎన్నికల కోడ్ ఉల్లంఘించటమే. గుంటూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళి ఓ గ్రామంలోని చర్చిలో ప్రచారం నిర్వహించారు. మతం పేరుతో ఓట్లు అడిగారు. వీరిపై చర్యలు తీసుకోవాలని సీఈవోని కోరాం. మేం ఫిర్యాదు చేసిన అన్ని అంశాలపై సీఈవో సానుకూలంగా స్పందించి వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారని వర్ల రామయ్య తెలిపారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలన్న జగన్‌రెడ్డి ఆశలు అడియాశలు కాక తప్పదని, ఎన్నికల్లో ఎన్ని అక్రమాలు, ప్రలోభాలకు పాల్పడ్డా వైసీపీకి ఓటమి తప్పదని ఆయన అన్నారు. ప్రజలు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఇక జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు.

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మాట్లాడుతూ... కొంతమంది వైసీపీ నేతలు బూతుల సంస్కృతితో, బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పల్నాడు, నంద్యాల ఎస్పీలు, చిత్తూరు జిల్లా కలెక్టర్లపై ఈసీకి ఫిర్యాదు చేశాం. ప్రభుత్వం పించన్ల పంపిణీకి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. పించన్లు సకాలంలో ఇవ్వకుంటే ప్రజాందోళనలు చేస్తామని ఉమామహేశ్వరరావు అన్నారు.

నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.... వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నోటికొచ్చినట్టు బూతులు తిడుతూ టీడీపీ నేతలను, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. టీడీపీకి ఓటేస్తే చంపేస్తామని బహిరంగంగా బెదిరిస్తున్నాడు. బ్రహ్మనాయుడుపై ఈసీ తక్షణమే చర్యలు తీసుకోవాలి. కొంతమంది పోలీసులను ఉపయోగించి వినుకొండ,మాచర్ల నియోజకవర్గాల్లోని కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేసుకునేందుకు వైసీపీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. ఆ ప్రాంతాల్లో పోలీస్ బందో బస్తు పెంచటంతో పాటు వెబ్ కెమెరాలు ఏర్పాటుచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఈసీని కోరామని జీవీ ఆంజనేయులు అన్నారు.సీఈసీని కలిసినవారిలో టీడీపీపొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు, మాచర్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ భాజీ, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, టీడీపీ నేతలు చిట్టిబాబు,బండారు వంశీ,తదితరులు ఉన్నారు.

# ఇంటివద్దనే పింఛన్ ఇవ్వాలి

## చర్యలు తీసుకోవాలని ఈసీకి కనకమేడల లేఖ

న్యూఢిల్లీ: లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి(ఈసీఐ) సోమవారం కనకమేడల లేఖ రాశారు. దీనికోసం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని వినియోగించాలని కోరారు. ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన ఫిర్యాదు చేశారు. వాలంటీర్లను వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించు కోవడంతో ఈసీకి సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ(సీఎఫ్‌డీ) సభ్యులు ఫిర్యాదు చేశారు. గతంలో విజయసాయిరెడ్డి సహా పలువురు వైసీపీ నేతలు, రాష్ట్ర మంత్రులు కూడా వాలంటీర్లు పార్టీకి పని చేయాలని ఆదేశించారు. ఇవన్నీ ఈసీ దృష్టికి వెళ్లడంతో పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను దూరం పెట్టాలని ఆదేశించింది. దీన్ని ఆసరాగా తీసుకొని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశం పెట్టి టీడీపీపైన, చంద్రబాబుపైన బురద చల్లే ప్రయత్నం చేశారు. ఆయన ప్రభుత్వ సలహాదారు... పార్టీ సలహాదారు కాదు. అబద్ధాలు చెబుతున్న ఆయనపై ఈసీ చర్యలు తీసుకోవాలి. ఎన్నికలకు ముందే ప్రభుత్వ ఖజానాలోని సంక్షేమ పథకాల డబ్బులను అనుయాయులైన కాంట్రాక్టర్లకు చెల్లించారు. దీంతో సర్కారు దగ్గర నిధులు లేవు. దీనిపై విచారణ చేయాల్సిన అవసరం ఉందని



కనకమేడల అన్నారు.

### ఇంటర్ విద్య అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వైసీపీకి అనుకూలంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆరోపించారు. అధికార వైసీపీకి మేలు చేసేలా ప్రచార కార్యక్రమాలు రూపొందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి సోమవారం కనకమేడల లేఖ రాశారు. టీచర్-పేరెంట్ సమావేశాలు, సర్టిఫికెట్ల పంపిణీ పేరుతో అధికారపార్టీకి అనుకూలంగా అధికారులు కార్యక్రమాలు రూపొందిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చిలో పరీక్షలు పూర్తిచేసుకున్న పదవ తరగతి విద్యార్థుల కుటుంబాలను కలవాలంటూ జూనియర్ లెక్చరర్లకు ఇంటర్మీడియట్ విద్యా విభాగం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ పథకాల ప్రచారం మొదలెట్టారు.

అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి పథకాల గురించి విద్యార్థుల కుటుంబ సభ్యులకు చెప్పాలని ఆదేశించారు. ఇలాంటి ప్రచారం గతంలో ఎన్నడూ, ఎవరూ చేయలేదు. 6.3 లక్షల మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభావితం చేయాలనేది అధికారపార్టీ లక్ష్యంగా కనిపిస్తోంది. రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వ సేవలు వాడుకుంటున్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులతో ఇటువంటి పనులు చేయించడం తీవ్ర అభ్యంతరకరం. ఏప్రిల్ 2 నుంచి మే 13 వరకు జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే ఇంటింటి క్యార్యక్రమాన్ని వెంటనే నిలుపుదల చేయండి. రాజకీయ ప్రేరేపితమైన ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనకు కారకులైన విద్యాశాఖాధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఈసీకి కనకమేడల విజ్ఞప్తి చేశారు.

# జగన్ కేసుల విచారణలో జాప్యం ఎందుకు?

## - సీబీఐకి సుప్రీం ప్రశ్న

న్యూఢిల్లీ: వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనికి గల కారణాలు చెబుతూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని... విచారణ వేగంగా పూర్తిచేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఆదేశించింది. డిశ్చార్జ్ పిటిషన్ల కారణంగా జాప్యమవుతోందని సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో విచారణ ఆలస్యం కాకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయ నేత, సీఎం అనే కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని, అదే విధంగా ఆయనపై కేసుల విచారణ తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఎంపీ రఘురామకృష్ణరాజు వేరువేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్లను కలిపే విచారణ చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### 'నా...నా' రాగాలు!!

[illegible]

## మాటకు మాట



జగనంటే నిజం..
నిజాన్ని జనం నమ్ముతారు: మంత్రి వేణుగోపాలకృష్ణ



[illegible]

# పింఛన్ల పంపిణీలో
# వైసీపీ డ్రామాలు..!?

సంక్షేమ పథకాలను అందించాల్సిన వాలంటీర్ వ్యవస్థను రాజకీయ అవసరాల కోసం వైసీపీ దుర్వినియోగం చేసింది. దాని ఫలితమే నేడు సకాలంలో పింఛన్లు అందించలేని దుస్థితి. హైకోర్టులో సిటిజన్ ఫర్ డెమొక్రసీ దాఖలు చేసిన పిటిషన్, దానిపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రస్తావిస్తూ వాలంటీర్ల విధులనుంచి తగు చర్యలు తీసుకోవాలని ఏపీ సీఈవోకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశాల అమలుకు నడుంబిగించారు. వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయరాదన్న కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ఏమిటి సంబంధం? పింఛన్ల పంపిణీకి రాజకీయ రంగు పులమాలని చూస్తుంది జగన్ ముఠా.

[illegible]

పేరుకొండ ప్రసాద్

కావాలనే నిధులు సకాలంలో ఇవ్వకుండా పింఛన్ల పంపిణీని ఆలస్యం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నినట్టు అర్థమవుతుంది. వాలంటీర్లు పింఛన్లు ఇస్తే వైసీపీ ఇచ్చినట్టు, ఇప్పుడు వాలంటీర్లను బాధ్యతల నుంచి తప్పించడం వల్ల పింఛన్లు అందడం లేదని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులను నమ్మించాలని చూస్తున్నారు. చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం వల్లే వాలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయకుండా నిలిపేశారని, మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తేనే పింఛన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందనే విధంగా పింఛన్ల పంపిణీకి మరికొన్ని రోజులు ఆలస్యం చేసి పింఛన్ దారులను ఇబ్బందిపెట్టే ఆలోచన చేస్తుంది.

# కందుకూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

## పాల్గొన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు - అడుగడుగునా హారతులు, స్వాగతాలు... ఎడ్లబండిపై ఊరేగింపు



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థులు సోమవారం ఎన్నికల శంఖారావం పూరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులైన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరినాగేశ్వరరావు కందుకూరు మండలంలోని పలుకూరు నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తొలుత సింగరాయకొండ వద్దకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి... ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ నేతలు, బీజేపీ-జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పంటవారిపాలెం మీదుగా నేతలు పలుకూరు చేరుకున్నారు. అనంతరం స్థానిక పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. తమ అభిమాన నేతలను ఎడ్ల బండిపైకి ఎక్కించి గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తప్పెట్లు, బ్యాండ్ మేళంతో నాయకులను స్వాగతిస్తూ...

**- ఇంటూరి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు**

బైక్ ర్యాలీ నిర్వహించారు. ఒకవైపు పసుపు జెండాల రెపరెపలు, మరోవైపు పూల జల్లులతో... పలుకూరు మొత్తం పసుపు మయంగా మారింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... పింఛన్ల పంపిణీ విషయంలో వైసీపీ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. పింఛన్ల పంపిణీని ఆపాలని టీడీపీ ఎక్కడా ఫిర్యాదు చేయలేదని, అది ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయమన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తీసేస్తారన్న ప్రచారాలన్నీ అబద్ధం అని వేమిరెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పింఛన్ రూ.4 వేలకు పెంచి ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న దారుణమైన పరిస్థితుల గురించి అందరికీ తెలుసునని, ఇకనైనా మనం మారకపోతే భావితరాలకు అన్యాయం చేసిన వాళ్లమౌతామని, చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు మన కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకొని తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

***తెలుగుదేశంలోకి భారీ చేరికలు***

స్థానిక వీరభద్రస్వామి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. పలుకూరు బీసీ కాలనీ, వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వారికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కర్, జనసేన నాయకులు మదన్, టిడిపి నాయకులు యడ్లపల్లి వెంకటనరసింహం, కూనం సుబ్బారెడ్డి, ఈదర సుధాకర్, చెంబేటి శ్రీనివాసరావు, కాట్రగడ్డ మాలకొండయ్య, ప్రేముల మాతయ్య, తన్నీరు బాబూరావు, యడ్లపల్లి చంద్రయ్య, స్వర్ణ శీను, షేక్ నాగూర్, తలారి మాలకొండయ్య, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీటీసిపై వైసీపీ నేతల దాడి దారుణం

**- టీడీపీ ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్**



కుప్పం చైతన్యరథం: శాంతిపురం మండల పరిధిలోని సి.బండపల్లి ఎంపీటీసీ నామాలప్పపై వైసీపీ నేతలు దాడి చేయడం దారుణం అని టీడీపీ ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబుని లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపెంచేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీకాంత్ స్పష్టం చేశారు. టిడిపి, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రామంలో తాగునీరుపైపు లైన్లు వేస్తుంటే వారిపై దాడికి పాల్పడ్డారన్నారు. అవాస్తవాలను మాట్లాడటంలో వైసీపీకి పెట్టింది పేరన్నారు. కుప్పంలో వైసీపీ హయాంలో ఎటువంటి అభివృద్ధి చేశారని నీలా అనే మహిళ ప్రశ్నించడంతో ఆమెపై అసభ్యకరంగా పెడుతున్నారని, అభివృద్ధి గురించి సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారని, 2019 సం.నికి ముందు కుప్పంలో గంజాయి ఉన్నిందా? అని ప్రశ్నించారు. వైజాగ్ నుండి వచ్చిన గంజాయి రామకుప్పంలో తేలిందని, వైసీపీ ప్రభుత్వంలో ఈ విధంగా కుప్పం అభివృద్ధి చెందుతోందని ఎద్దేవా చేసారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిలోనే మీరు ఉన్నారని, మీకు దమ్ముంటే కుప్పం నియోజకవర్గంలో శిలాఫలకాలు లెక్క పెడతారండి అని సవాల్ విసిరారు. దాడులు, అరాచకాలు చేస్తే ఊరుకునేది లేదని, చట్టప్రకారం ముందుకు వెళ్తామని, వైసీపీ కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచుపెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ, ఎన్నికల కమిషన్ వల్ల పెన్షన్ ఆలస్యం అవుతోందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాబాయ్ ని నరికి చంపడానికి మీరు సిద్ధమని ధ్వజమెత్తారు. వృద్ధులు ఇబ్బందులు పడినా, మాకు రాజకీయమే కావాలి అని వైసీపీ వ్యవహరిస్తోందని, ప్రభుత్వం స్పందించి వెంటనే డోర్ టూ డోర్ పెన్షన్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చెవిరెడ్డికి డబ్బంటే ఓ వ్యసనం

**- ఎమ్మెల్యే అవినీతి బాగోతం బయటపెట్టిన పులివర్తి నాని -**



చంద్రగిరి చైతన్యరథం : గంజాయి, డ్రగ్స్ ఇతర వ్యసనాలకంటే అత్యంత ప్రమాదకరమైన వ్యసనాలు డబ్బు, భూమి అని, అలాంటి డబ్బు, భూమి వ్యసనాలు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఉందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. సోమవారం పైడిపల్లిలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన వ్యసనం డబ్బు అని అలాంటి వ్యసనంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒంగోలుకు మకాం మార్చారన్నారు. ఒంగోలులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాకు ఎలాంటి వ్యాపారాలు, వ్యసనాలు లేవని, నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్నాని మీడియాతో చెప్పడం, చంద్రబాబు నాయుడు కుప్పంకు వెళ్లారని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. 1989లో వెనుకబడిన కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు అక్కడి వెళ్లి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. చంద్రగిరి ప్రకృతి సంపదైన ఎర్రచందనం, ఇసుక, మట్టితో పాటు మఠం, ప్రభుత్వ భూములు కబ్జాలతో రూ. 5వేల కోట్లు దోచేశారని అన్నారు. ఇక్కడ దోచుకోవడానికి ఏం లేకపోవడంతో ఒంగోలుకు మకాం మార్చారని విమర్శించారు. 2019 ఎన్నికల అఫిడవిట్‌లో చూపినా ఆస్తులకు ఇప్పటి ఆస్తులకు పొంతన ఉందా? అని ప్రశ్నించారు. చెవిరెడ్డి మున్రెడ్డి రోసమ్మ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, మైక్రోప టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాంప్ మాన్ పవర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, సీఎంఆర్ అగ్రిక్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ , సీఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలు నీ కుమారులు, నీ కుటుంబ సభ్యులవి కావా అని ప్రశ్నించారు? నాయుడుపేట, గూడూరు, సత్యవేడు, చంద్రగిరి, రేణిగుంట విమానాశ్రయం, మంగళంలో 100ల ఎకరాలు భూములు, తాడేపల్లి, తిరుపతి, తుమ్మలగుంట, హైదరాబాద్‌లో విల్లాస్, పెద్ద భారీ భవనాలు ఎలా వచ్చాయని నిలదీశారు. తుడా నిధులు దుర్వినియోగంపై ఆర్టిఐ యాక్ట్ కట్టినా సమాచారం ఇవ్వకపోవడంతోనే మీ అవినీతి బాగోతం అర్థమైందన్నారు. తుడాలో జరిగిన భారీ కుంభకోణంపై ప్రత్యేక టీంలో విచారణ చేపడుతామన్నారు. ఆయన కంపెనీలకు సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని మీడియా ఎదుట ఉంచి సమాచారం చెప్పాలని డిమాండ్ చేశారు. సచివాల సిబ్బంది ద్వారా ఫించన్లు పంపిణీ చేయకుండా తెలుగుదేశం పార్టీ పై వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు బురద జల్లుతున్నారని మండిపడ్డారు. దమ్ముంటే కాణిపాకంలో అవినీతిపై సత్యప్రమాణానికి సిద్ధమా అని పులివర్తి నాని సవాల్ విసిరారు.

# చంద్రబాబు సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి**



ప్రొద్దుటూరు చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రజాగళం సభకు అశేషంగా పాల్గొని తన గౌరవాన్ని పెంచిన ప్రజలకు, నాయకులకు కార్యకర్తలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశేష జనాదరణతో చంద్రబాబు ప్రజాగళం సభ విజయవంతమైనట్లు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సభ ముగిసిన అనంతరం ప్రజా గళం సభ విజయవంతమైందని చంద్రబాబు తన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. రెండు గంటల పాటు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం చంద్రబాబు ప్రసంగం అద్యంతం ప్రజలు విన్నారన్నారు. విశేష జనాదరణ తో చంద్రబాబు ప్రజా గళం సభ విజయవంతమైన నేపథ్యంలో స్థానిక వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ముల్లులా గుచ్చుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ సిద్ధం సభలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు వస్తే ప్రజాగలం సభకు ఒక ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ప్రజలు అశేషంగా వచ్చారన్నారు. ప్రజా గళం సభ లో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు పై చంద్రబాబు అవినీతి ఆరోపణలు గుప్పించారన్నారు. సిద్ధం సభ రోజున టిడిపి వారు ఫ్లెక్సీలు చించారని మాపై వైసీపీ అభ్యర్థి రాచమల్లు ఆరోపణలు చేశారని విమర్శించారు. కానీ పోలీసుల విచారణలో అడ్డుపడ్డ నిందితులు వైసీపీ వారేనని స్పష్టం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా మూడవ తేదీ రెండు పెన్షన్ పంపిణీ జరుపుతామన్న అధికారులు ప్రకటిస్తే అది మరిచిన వైసిపి నాయకులు టిడిపి పై బురద జల్లడం దుర్మార్గమైన చర్యగా అభిప్రాయపడ్డారు వాలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణీ చేయకూడదన్న కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేస్తే అది టిడిపికి అంటగట్టడం సమంజసం కాదన్నారు. తక్షణమే పింఛన్లను అధికారుల ద్వారా పంపిణీ చేయాల్సిన బాధ్యత వారికి ఉందన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన 10 కుటుంబాలు

**- పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని వెల్లడి**



చంద్రగిరి చైతన్యరథం: పాకాల మండలం, ఇదంగారిపల్లె పంచాయితీకి చెందిన 10 వైసీపీ కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని అన్నారు. ఒక్క పులివర్తి నాని తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పులివర్తి నాని ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పాలినేనివారి పల్లికి చెందిన గుండ్లూరు చిట్టి బాబు,గుండ్లూరు సుగుణమ్మ, గుండ్లూరు హరీష్, గుండ్లూరు వాసుకి లు తలారి పల్లె కు చెందిన కె దాము, పి మదన లు ఉన్నారు.

## సామాజిక ఫింఛన్లు గ్రామాల్లోకి వచ్చి ఇవ్వాలి..!

- అధికారులకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సూచన



పెందుర్తి (చైతన్యరథం): సామాజిక ఫించన్లు పంపిణీలో ఏప్రిల్ నెలలో ఇవ్వవలసిన ఫించన్ల లబ్ధిదారులు సచివాలయంకి వచ్చి తీసుకోవాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సూచనలను పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తప్పుబట్టారు.

ప్రతిపక్ష పార్టీలపై నిందలు మోపడానికే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం రాకముందు కూడా సామాజిక ఫింఛన్లను మున్సిపల్ సిబ్బంది గ్రామాల్లోకి వచ్చి ఇచ్చేవారని అన్నారు. అలాంటిది ఇప్పుడు మున్సిపల్ సిబ్బందితో పాటు అదనంగా సచివాలయ సిబ్బంది ఉన్నా ఎందుకు లబ్ధిదారులను సచివాలయంకి రమ్మంటున్నారని ప్రశ్నించారు. ఫింఛన్లు పంపిణీలో ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడుతు న్నారని ఆరోపణలు చేయడానికే ఇలాంటి నీచత్వ నిర్ణయానికి పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్రంలో ఉండే వాలంటీర్లు వారి విధులకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆంక్షలు పెడితే ఆ నెపం ఇతర పార్టీలపై పెట్టడం సరికాదని అన్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు వైకాపా నాయకులు మానుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఇంతమంది ఉండగా ఈ రెండు మాసాలు గ్రామాల్లోకి వచ్చి ఆయా శాఖల సిబ్బంది ఫింఛన్లు పంపిణీ చేయలేరా...? అని ప్రశ్నించారు. అధికారులు ఈ విషయమై ఆలోచన చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. పేదలకు ఫించన్ సౌకర్యం కల్పించిందే టిడిపి అని చెప్పారు. 2014 కి ముందు కేవలం 200 రూపాయలు ఉన్న ఫించన్ ను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 10 రెట్లు పెంచి 2000 రూపాయలు చేసిన ఘనత టిడిపిదేనని అన్నారు. అధికారంలోకి వస్తే 3000 రూపాయలు చేస్తామని వైకాపా హామీ ఇచ్చి సంవత్సరానికి 250 రూపాయలు పెంచి ఎన్నికలకు ముందు 3000 చేసి ఫించన్ లబ్ధిదారులను మోసం చేసిన పార్టీ వైకాపాదేనని, ఇది రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరికి తెలుసని గంటా నూకరాజు అన్నారు.

## ఏపీపీఎస్సీ అక్రమాలపై విచారణ చేపట్టాలి



- గోరంట్ల తెలుగుయువత డిమాండ్

పెనుకొండ (చైతన్యరథం): 2018 గ్రూప్ -1 మెయిన్స్ నోటిఫికేషన్ కు సంబంధించి 2019లో జరిపిన ప్రిలిమ్స్ 2020లో జరిపిన మెయిన్స్ పరీక్షల డిజిటల్ మూల్యాంకనంలో ఓ ఎమ్ ఆర్ షీట్లు మార్చి వైసీపీ ప్రభుత్వం ఎపీపీఎస్సీని, వైసీపీఎస్సీగా మార్చేసిందని నియోజకవర్గ తెలుగుయువత నేతలు మండిపడ్డారు. ఎపీపీఎస్సీలో జరిగిన అవకతవకలపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని ఈ మేరకు స్థానిక పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. 169 పోస్టులు అమ్ముకున్న ముఖ్యమంత్రి జగన్‌పై ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ గౌతమ్ సవాంగ్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం నిర్వాహకంతో నిరుద్యోగులు నిండా మునిగిపోయారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుల్లప్ప చౌదరీ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సురేంద్ర యాదవ్, తెలుగు యువత నాయకులు నరేంద్ర చౌదరి, నవీన్, తిరుపతయ్య, శ్రీకాంత్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలం ముస్టపల్లే గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాహుల్ నాయక్, మల్లినాయక్, సి.శివ, బి.కృష్ణ, జి.రాజశేఖర్, టి. మోహన్, రాజు తదితరులతో పాటు 30 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు. రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు.

## ఓటమి భయంతో సరికొత్త డ్రామాలకు

# తెర తీస్తున్న జగన్‌రెడ్డి : ధూళిపాళ్ళ

- సచివాలయ సిబ్బందితో పెన్షన్లు ఇంటింటికి పంపిణీ చేయాలని డిమాండ్



**పొన్నూరు (చైతన్యరథం):** ఎన్నికల ముందు ఓటమి భయంతో జగన్ రెడ్డి కొత్త నాటకాలకు, సరికొత్త డ్రామాలకు తెర తీస్తున్నాడు వాలంటీర్లు మా సొంత కార్యకర్తలే అని, వైసిపి లీడర్లే అని స్వయంగా విజయ్ సాయి రెడ్డి, ధర్మాన ప్రసాదరావు వంటి వైసీపీ అగ్ర నాయకులు మంత్రులు బహిరంగ ప్రకటన ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత వైసీపీకి ఉపయోగపడేలా ప్రతిపక్షాలపై బురదజల్లే విధంగా మెసేజ్ లు పెట్టి వాలంటీర్ల ద్వారా ప్రచారం నిర్వహించడం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఎంఎల్ఓ లు వాలంటీర్లను సమన్వయ పరిచే భద్రత తీసుకొని వైసిపికి ఎన్నికల ప్రచారం నిర్వహించేలా జరుగుతున్న ప్రయత్నాలపై ఎన్నికల సంఘానికి వచ్చిన ఫిర్యాదులు మేరకు ఎన్నికల సంఘం వాలంటీర్లను సంక్షేమ పథకాల నగదు పంపిణీ చేసే బాధ్యతల నుంచి తప్పించింది. అంతేకానీ ఇంటింటికి పెన్షన్ల పంపిణీ నిలిపివేయాలని ఎన్నికల సంఘం కానీ, కోర్టు గాని ఆదేశించలేదు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో 15 వేల సచివాలయాల్లో 1,50,000 మంది సిబ్బంది ఉన్నారు. రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు 60000 ఉన్నాయి. ఒక్కొక్క సచివాలయం ఉద్యోగి 40 మందికి పెన్షన్ పంపిణీ చేస్తే ఒక్క పూటలో ఇంటింటికి పెన్షన్ పంపిణీ పూర్తవుతుంది. కానీ వీటిని వదిలేసి ముసలి వాళ్లపై రాజకీయాలు చేసే దిగజారే పరిస్థితులకు వైసీపీ వెళ్ళింది. వైసీపీ పాలకులు జగన్మోహన్ రెడ్డి తనకు అనియాయులైన కాంట్రాక్టర్ల కోసం అడ్డదారిలో, దొడ్డిదారిలో వేలకోట్ల బిల్లులు చెల్లించి అవ్వ తాతల పెన్షన్లను రాజకీయాల కోసం నిలిపివేయడం దారుణం. ఈ విషయమే ఎన్నికల సంఘాన్ని, చీఫ్ సెక్రటరీని టిడిపి బృందం కలిసి విన్నవించడం జరిగింది తక్షణమే సచివాలయ సిబ్బందిని ఉపయోగించి ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నియోజవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరావు, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో జరిగే చంద్రబాబు సభను విజయవంతం చేయండి

- తెలుగుదేశం పార్టీపై బురద జల్లేందుకే పెన్షన్ లపై తప్పుడు ప్రచారం

- ఎలాగూ ఓడిపోతామని తెలిసే వృద్ధుల పెన్షన్ ఎగ్గొట్టేందుకు జగన్ పన్నాగం : కూటమి నేతలు



**రావులపాలెం (చైతన్యరథం):** ఈ నెల 3 వ తేదీన రావులపాలెంలో నారా చంద్రబాబునాయుడు పాల్గొనబోయే ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీ కూటమి నేతలు అన్నారు. ఈ సందర్భంగా సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొత్తపేట, రావులపాలెంలో ఈనెల 3 వ తేదీన నారా చంద్రబాబు నాయుడు పాల్గొనన్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలుగుదేశం, జనసేన,భాజపా నాయకులు, కార్యకర్తలు కృషి చేసి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చేలా చూడాలని అన్నారు.

పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. కొత్తపేట నియోజకవర్గం, రామచంద్రాపురం నియోజకవర్గాలలో చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ సభలను విజయవంతం అయ్యేలా కూటమి నాయకులు కృషి చెయ్యాలని అన్నారు.పెన్షన్ ల విషయంలో మా పార్టీలపై వైసిపి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

కూటమి అభ్యర్థి సత్యానందరావు మాట్లాడుతూ.. రావులపాలెంలో జరిగే చద్రబాబు ఎన్నికల ప్రజాగళం సభను విజయవంతం చెయ్యాలని కోరారు.సమయం తక్కువగా ఉండటం వల్ల టిడిపి,జనసేన,భాజపా నాయకులు, కార్యకర్తలు తమ భుజాలపై వేసుకుని భారీ సంఖ్యలో ప్రజలు వచ్చేలా కృషి చెయ్యాలని అన్నారు.రాష్ట్రానికి ప్రధాని మోదీ సహకారం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలం ఎంత అవసరమో అర్థమయ్యే విధంగా సభకు జనసమీకరణ ఉండేలా చూడాలని కూటమి నాయకులను కోరారు.జగన్ ఎలాగూ ఓడిపోతున్నారనే వృద్ధుల, వికలాంగుల,వితంతువుల పెన్షన్ లు ఎగ్గొట్టేందుకు పన్నాగం పన్ని ప్రతిపక్షాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పెన్షన్ ల కోసం ఇచ్చిన సర్క్యులర్ లో మాన్యువల్ ప్రకారమే సొమ్ము పంపునీ చేయమని ఉందని అదే విషయాన్ని ప్రభుత్వ అధికారులను అడిగితే తమకు ప్రభుత్వం నుండి పూర్తి సమాచారం లేదని అంటున్నారని అన్నారు.సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లు ఇంటికి పంపించి ఇవ్వొచ్చని కానీ ఆ ప్రయత్నాలు చేయకుండా తప్పించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల నిబంధన ఉన్నా కూడా తన సొంత కాంట్రాక్టర్ లకు డబ్బును దోచిపెట్టారని అన్నారు.తెలుగుదేశం పార్టీపై బురద జల్లడమే తప్ప ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా లేరని హేళన చేశారు.

గంటి హరీష్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు పాల్గొనబోయే ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువత అంతా కలసి రావాలని కోరారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రజాగళం ఎన్నికల సభ విజయవంతం చేసేందుకు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు.రాష్ట్రంలో కూటమి గెలుపుకోసం పవన్ కళ్యాణ్,జనసేన పార్టీ ఏ విధంగా కృషి చేస్తుందో అర్థమయ్యే రీతిలో సభను జనసైనికులు విజయవంతం చేస్తారని తెలిపారు. తమనంపూడి రామకృష్ణ మాట్లాడుతూ.. రావులపాలెంలో జరగబోయే చంద్రబాబు నాయుడు సభ విజయవంతం కోసం భాజపా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు నాలుగు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ల సొమ్ము సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్

- డాక్టర్ నూకసాని బాలాజీ



**ఒంగోలు (చైతన్యరథం):** సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదు అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ... పింఛన్ల సొమ్ముతోపాటు ప్రభుత్వ నిధులు 13వేల కోట్ల రూపాయలు తన సొంత కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి దోచిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు.

ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారులకు ఇవ్వాల్సిన డబ్బును జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పథకాలకు బటన్ నొక్కి మొత్తం ఒక్కసారిగా 13 వేల కోట్లు మార్చి 16వ తేదీ నుండి 30వ తేదీ లోపు జగన్ రెడ్డి అనుకూల కాంట్రాక్టర్లకు ఎన్నికల కోడ్ ని అతిక్రమిస్తూ నిధులు దోచి పెట్టి పింఛన్ సొమ్ము ఇవ్వడానికి వీలు లేకుండా ఖజానా ఖాళీ చేశాడని అన్నారు. తన దుర్మార్గాన్ని కప్పి పెట్టుకోవడానికి జగన్ రెడ్డి ఎన్నికల కమిషన్ పైన, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, టిడిపి పైన దుష్ప్రచారం చేస్తున్నాడు. పింఛన్ దారుల పట్ల వైకాపాకు ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బును కాంట్రాక్టర్లకు దోచి పెట్టేవాడు కాదని అన్నారు. పింఛన్ల పంపిణీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయించాలని నూకసాని బాలాజీ డిమాండ్ చేశారు.

# అవ్వ తాతలను చంపాలని చూస్తున్న జగన్ రెడ్డి

- ఖజానా ఖాళీ చేసి టీడీపీపై ఆరోపణలా?
- పింఛన్ పంపిణీని అడ్డుకుంటుంది జగన్ రెడ్డే
- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మండిపాటు




**తిరుపతి (చైతన్యరథం):** తన స్వలాభం కోసం అవ్వా, తాతలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చంపాలని చూస్తున్నాడని, ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి పెన్షన్లు పంపిణీ చేయమని చెప్పడం కూడా నేరం ఎలా అవుతుందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు ప్రశ్నించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎక్కడ పెన్షన్లు ఇవ్వొద్దని చెప్పలేదని, కానీ వైసీపీ ప్రభుత్వం మాత్రం తన రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు రాసిన లేఖపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. చివరి అవకాశంగా సీఎం జగన్... టీడీపీపై కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయమంటే చంద్రబాబుకేం సంబంధమని ప్రశ్నించారు. పెన్షన్లు చంద్రబాబు ఎలా బాధ్యుడు అవుతారని నిలదీశారు. ఈసీ ఉత్తర్వులను తూచా తప్పకుండా పాటించాలని డిమాండ్ చేశారు. అందరికీ పెన్షన్లు అందేలా చూడాలన్నారు. పెన్షన్ నిధులు ఖజానాలో ఉన్నాయా..? లేవో చెప్పాలని, ఖజానా ఖాళీ చేసి టీడీపీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. శవాలపై రాజకీయ సౌధాన్ని నిర్మించిన జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లి, తల్లిని సైతం తరిమేశాడని, వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రతిపక్షాలపై లేనిపోని నిందలు వేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం నీతిమాలిన చర్య అని రవినాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సైతం జగన్‌రెడ్డి తొత్తుగా వ్యవహరించడం దుర్మార్గమని, వాస్తవానికి వాలంటీర్లు లేకపోయినా ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయడానికి సరిపడా ఉద్యోగులు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్నారని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం ముందుగానే సమాచారం ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాలు 15,005 ఉన్నాయని, పెన్షన్ లబ్ధిదారులు 64 లక్షలుగా ఉన్నారని, ఒక్కో సచివాలయం పరిధిలో సరాసరి 427 మంది లబ్ధిదారులు ఉంటే.. 11 మంది ఉద్యోగులు... ఒక్కొక్కరూ 38 మంది లబ్ధిదారులకు ఇవ్వొచ్చునని తెలిపారు. ఒక గంటలో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయొచ్చునని, వీరే కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు... ప్రభుత్వ యంత్రాగం అంతా అందుబాటులో ఉన్నా కానీ... కావాలని వాలంటీర్ల ద్వారానే పెన్షన్లు పంపిణీ చేయాలని చూడటం దురుద్దేశం కాదా? అని రవినాయుడు నిలదీశారు. సచివాలయాల వద్దకు వృద్ధులు వెళ్లి పెన్షన్ తీసుకోవాలని చెప్పడం భావ్యం కాదని, పేదలకు పెన్షన్లు ఇవ్వాలనే సదుద్దేశం ప్రభుత్వానికి ఉంటే అర్హులైన వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన సూచించారు. అలాకాకుండా ఈ వేసవిలో వృద్ధులను ఎండలో సచివాలయాల చుట్టూ తిప్పి వారిని ఇబ్బందులపాలు చేయాలని చూడటం సరికాదన్నారు. వాలంటీర్లను వైసీపీ ప్రభుత్వం వాడుకొని వదిలేసిందని, ఇంకా ప్రభుత్వానికి వత్తాసు పలకాలని చూస్తే నష్టపోయేది వాలంటీర్లేనని అన్నారు. టీడీపీ వాలంటీర్లకు వ్యతిరేకం కాదానే విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. రూ.200 పెన్షన్‌ను రూ.2,000 చేసిన ఘనత చంద్రబాబుదేనని, ఈసారి టీడీపీ అధికారంలోకి వస్తే రూ.4,000 ఇచ్చే సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. సంపద సృష్టించి సంక్షేమం చేయగలిగిన సత్తా టీడీపీ సొంతమని, అప్పులు చేసి పప్పుకూడుతో సంక్షేమం చేయడమే వైసీపీ తెలుసునన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని రవినాయుడు కోరారు.

**బియ్యపు మధుసూదన్‌రెడ్డి సాధించేదేమిటీ?**

**: తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్**

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి లేదని, గత ఐదేళ్లలో శ్రీకాళహస్తిని అభివృద్ధి పేరుతో విధ్వంసం చేశాడని మండిపడ్డారు. స్మశాన వాటిక, లైబ్రరీ నిర్మిస్తే నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్లా అని ప్రశ్నించారు. నిరుద్యోగులను నిండా ముంచిన ఘనత వైసీపీ ప్రభుత్వాని దేనని, ఏర్పేడులో బీహెచ్ ఎల్ ప్రారంభించి యువతకు ఉపాధి కల్పిసామని ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీ కేవలం నీటిమూటలుగానే మిగిలిపోయాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో శ్యాండ్, ల్యాండ్, మైన్, వైన్ ఇలా పంచభూతాల్ని సైతం దోచుకుని ఆ అక్రమ డబ్బుతో ఎన్నికల్లో మరోసారి లబ్ధిపొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి వారికి మరోసారి అవకాశం కల్పిస్తే నష్టపోయేది ప్రజలేనన్న సంగతి తెలుసుకోవాలన్నారు.

## వైసీపీ'ని వీడి టీడీపీలో చేరిన 10 కుటుంబాలు



- పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని వెల్లడి

**చంద్రగిరి (చైతన్యరథం):** పాకాల మండలం, ఇరంగారిపల్లె పంచాయితీకి చెందిన 10 వైసీపీ కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని అన్నారు. ఒక్క పులివర్తి నాని తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పులివర్తి నాని ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పాలినేనివారి పల్లికి చెందిన గుండ్లూరు చిట్టి బాబు,గుండ్లూరు సుగుణమ్మ, గుండ్లూరు హరీష్, గుండ్లూరు వాసుకి లు తలారి పల్లె కు చెందిన కె దాము, పి మదన లు ఉన్నారు.

## నిధులు లేక.. కొత్త డ్రామాలు మొదలు పెట్టారు

- పింఛన్ల పంపిణీలో వాలంటీర్లను దూరం పెట్టమంది ఈసీ
- టీడీపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు
- నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

**ధర్మవరం (చైతన్యరథం):** ఏప్రిల్ 1వ తేదిన పింఛన్లు పంపిణీ చేసేందుకు డబ్బు లేక.. టీడీపీ ఏదో చేసినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ ఇన్ చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తనకు సంబంధించిన కాంట్రాక్టర్లకు డబ్బు దోచి పెట్టి.. సీఎం జగన్ రెడ్డి కొత్త నాటకానికి తెర లేపారన్నారు. పైగా దీనిని ఎన్నికల్లో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మార్చి 16 – 30 మధ్య 15రోజుల్లోనే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదన్నారు. ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని నిలదీశారు. 1.35 లక్షలమంది సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయవచ్చన్నారు. ఏప్రిల్ 3వ తారీకు



నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్త వచ్చిందన్నారు. ఎందుకు ఇలా సాక్షిలో రాశారన్నది అందరికీ అర్థమవుతోందన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను ఉపయోగించకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ విధానంలో కానీ ప్రభుత్వ ఉద్యోగులతో కానీ వెంటనే పింఛన్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చీఫ్ సెక్రటరీ దీనిపై స్పందించాలన్నారు. వాలంటీర్లకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లకు కొనసాగిస్తామని.. పార్టీలకు అతీతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రతి చెరువుకు సాగునీరు.. ప్రతి గ్రామానికి తాగునీరు ఇస్తాం

- ఈ ఐదేళ్లలో ప్రకాష్ రెడ్డి ఎన్ని చెరువులు నింపారో చెప్పాలి
- నిధుల కొరతతోనే పింఛన్లు ఇవ్వకలేకపోతున్నారు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

**రాప్తాడు (చైతన్యరథం):** టీడీపీ అధికారంలోకి వచ్చాక.. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి చెరువుకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇవాళ అనంతపురం రూరల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని చిన్నంపల్లి, కామారుపల్లి, బీసీ కాలనీ, సంతోష్ నగర్, మటన్ మార్కెట్, మల్లయ్య కాలనీ, కురుగుంట, వైఎస్ఆర్ కాలనీ, రమణ కొట్టాలు, సునీతమ్మ కాలనీ, పాత ఎస్సి కాలనీల్లో సునీత ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు సునీతకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సమస్యల్ని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ ఉన్నా... ఏ రోజు చెరువులకు నీరు ఇచ్చిన దాఖలాలు ఈ ఐదేళ్లలో లేవన్నారు. ముఖ్యంగా ప్రకాష్ రెడ్డి నియోదకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించానని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. పక్కనే కాలువ ఉన్నా.. చాలా చెరువులకు నీరు ఇవ్వలేని అసమర్థ ఎమ్మెల్యే



ప్రకాష్ రెడ్డి అన్నారు. అందుకే చాలా గ్రామాల్లో బోర్లు కూడా ఎండిపోయి.. తాగునీటికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ఐదేళ్ల పాటు అవినీతి మత్తులో ఉన్న ప్రకాష్ రెడ్డి ఇప్పుడే నిద్రలేచి.. రూరల్ కాలనీలకు తాగునీరు ఇస్తానంటూ బయలుదేరారని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసపు నాయకుల్ని ఇంటికి పంపే సమయం వచ్చిందని..ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు..

**నిధుల కొరతతోనే పింఛన్లు ఇవ్వలేకపోతున్నారు**

ప్రతినెల అవ్వా తాతలకు అందాల్సిన పింఛన్ల సొమ్మును కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన ఘనుడు సీఎం జగన్ రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మార్చి 16 నుంచి 30వ తేదీ మధ్య ఈ 15రోజుల్లోనే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదన్నారు. ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని నిలదీశారు. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయవచ్చన్నారు. ఏప్రిల్ 3వ తారీఖు నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్త వచ్చిందన్నారు. ఎందుకు ఇలా సాక్షిలో రాశారన్నది అందరికీ అర్థమవుతోంద న్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తోందన్నారు. జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తుందన్నారు. ఒకవేళ ఈ 2నెలలు ఎవరికైనా పెన్షన్ అందుకుంటే అది కూడా కలిపి ఇస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి మెరుగైన జీతం వచ్చేలా చూస్తామన్నారు.

చైతన్యరథం

# వైసీపీ కబంధహస్తాల నుంచి ప్రజలను రక్షించడమే కూటమి లక్ష్యం!

**- నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి**



**ఏలూరు (చైతన్యరథం):** రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం కబంధహస్తాల నుంచి ప్రజలను రక్షించడమే కూటమి లక్ష్యమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, ఏలూరు జనసేన ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఏలూరు 24వ డివిజన్ శాతవాహనా నగర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్రలో వారు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేళ్ళను వివరించారు. ప్రతిచోటా బడేటి చంటికి ప్రజలు బ్రహ్మరథం పట్టి ఆశీర్వదించారు. తప్పకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, మట్టి, ఇసుక మాఫియాలు రాజ్యమేలుతున్నాయని, ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించితేనే రాష్ట్రానికి భవిత ఉంటుందని పేర్కొన్నారు. నరరూప రాక్షసులను గెలిపించుకుంటే భావితరాల జీవితాలు మనమే నాశనం చేసినవారమవుతామన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఏలూరు నగరంలో నెలకొన్న సమస్యల పట్ల ఏ రోజూకూడా శ్రద్ధ చూపని ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఎన్నికల సమయంలో శిలాఫలకాలు ఆవిష్కరిస్తూ హంగామా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆయన ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జనసేన ఇన్‌చార్జ్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ 40 రోజుల పాటూ ప్రతిఒక్కరూ తమకోసం కాకుండా తమ పిల్లల భవిష్యత్తు కోసం వెచ్చించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, దీన్ని చూసి సహించలేకపోతున్న ప్రజలు మే 13వ తేదీ ఎప్పుడు వస్తుందా,, తమ ఓటు ద్వారా ఎప్పుడు బుద్ధి చెబుదామా అని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాకంటకుడిగా మారిన జగన్మోహన్ రెడ్డిని జైలుకు పంపేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం కూటమికి పట్టం కట్టాలని, బడేటి చంటిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నాగిరెడ్డి కాశీ నరేష్,రెడ్డి గౌరీ శంకర్, విరంకి పండు 24 వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ కడియాల విజయలక్ష్మి, జనసేన డివిజన్ ఇంచార్జ్ లోవరాజు టీడీపీ డివిజన్ నాయకులు కాపూరి జిన్నా, వేమూరి శ్రీధర్, కానాల శ్రీనివాస్ మరియు టీడీపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెలన్నీ కూటమి విజయానికి కదులుతున్నాయి

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేటతో పాటు ప్రతి నియోజకవర్గంలోని ప్రజలంతా కూటమి పార్టీల వైపు చూస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన 11 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. చిలకలూరిపేటలోని నివాసంలో వారిందరికీ తెలుగుదేశం పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రత్తిపాటి. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రచారానికి వెళ్లిన ప్రతిచోట ప్రజాదరణ కనిపిస్తోందని అన్నారు. పల్లె పల్లెలో చంద్రబాబు పేరు మారుమోగుతుందని అన్నారు. కచ్చితంగా కూటమి అధికారంలోకి వస్తుందని రాష్ట్రంతో పాటు ప్రతి పల్లె అభివృద్ధి సాధించాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిందే నన్నారు. ఈ విషయంపై ప్రజలు క్లారిటీతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు కూటమి పార్టీలకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని... నేతలు సమన్వయం చేసుకొని వైసీపీ గూండాల బారిన పడకుండా ప్రజలను పోలింగ్ బూత్ వద్దకు తీసుకురావాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయ్యాయని మరింత మందికి వాటిని వివరించాలని నేతలకు సూచించారు.



## పోలవరం, కురుపాం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలి

- బోగస్ ఎస్టీ సర్టిఫికేట్లతో నిజమైన గిరిజనుల రాజకీయ హక్కులకు గండి
- విజయనగరం, ఏలూరు జిల్లా కలెక్టర్లు వాస్తవ నివేదికలు ఎన్నిక సంఘానికి సమర్పించాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్




**పోలవరం (చైతన్యరథం):** రాబోవు ఎన్నికల్లో గిరిజనేతరులకు నకిలీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి, వారికి అసెంబ్లీ స్థానాలు కేటాయించి అక్రమంగా చట్టసభలకు పంపాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి చూస్తున్నాడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తెలిపారు. పోలవరం, కురుపాం వైసీపీ అభ్యర్థులు గిరిజనేతరులని, గిరిజనేతరులను ఎస్టీ రిజర్వుడు స్థానాల నుంచి పోటీ చేయించే నీచమైన సంస్కృతికి అజ్యం పోసింది జగన్ రెడ్డేనని దుయ్యబట్టారు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ మూల చూసిన ఎస్టీ ఫేక్ సర్టిఫికెట్ల ఉదంతాలు బయటపడుతూ కలవరపెడుతున్నాయన్నారు. బోగస్ సర్టిఫికెట్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి, అధికారిక పదవులు కట్టబెట్టి అందలం ఎక్కించడం నిజమైన ఎస్టీలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పోలవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మీ, కురుపాం అభ్యర్థి పాముల పుష్ప శ్రీవాణి బోగస్ గిరిజనులు. పుష్ప శ్రీవాణీకి సంబందించిన కొండ అనే కులం పేరు గిరిజన తెగలలో లేదు. తెల్లం రాజ్యలక్ష్మి అగ్రకులాలని చెందిన గిరిజనేతరురాలు. కానీ కోయగా బోగస్ సర్టిఫికేట్‌తో ఎస్టీగా కొనసాగుతున్నారు. ఇదే వ్యవహారంలో తెల్లం రాజ్యలక్ష్మిపై ప్రస్తుతం హైకోర్టులో వ్యాజ్యం నడుస్తోంది.

తెల్లం రాజ్యలక్ష్మి కోయ కులానికి చెందినవారేనంటూ స్థానిక తహశీల్దార్ ఏ విధంగా ధృవీకరిస్తారు? కుల ధృవీకరణ పత్రాలపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్ధారించి ధృవీకరించే బాధ్యత కేవలం ఆ జిల్లా కలెక్టర్‌కు మాత్రమే ఉంటుంది. స్థానిక తహశీల్దార్‌పై రాజకీయ ఒత్తిడి చేసి ఆయనతోనే సర్టిఫికేట్ ఇప్పించారు. బోగస్ గిరిజనులకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వొద్దని జగన్‌రెడ్డికి వినతులు అనేక అందజేసినా చర్యలు తీసుకోలేదు. కొండ అనే పేరు గిరిజన తెగల్లో లేకపోయినా పుష్పశ్రీవాణి ఎస్టీ హోదాలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉపముఖ్యమంత్రిగా చలామణి అయ్యారు.

పుష్పశ్రీవాణి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అండదండలతో అసలైన గిరిజనులకు రాజకీయ అవకాశాలకు దూరం చేస్తున్నారు. నిజమైన గిరిజనులు ఆందోళనలు చేస్తున్నా జగన్‌రెడ్డి మాత్రం నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోగస్ కుల ధృవీకరణ పత్రాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తాం. దీనిపై విజయనగరం, ఏలూరు జిల్లా కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్‌దారులు నకిలీ కుల ధృవీకరణ పత్రాల వ్యవహారంపై దృష్టి పెట్టి ఎన్నికల కమీషన్‌కు వాస్తవ నివేదికలు ఇచ్చి నిజమైన గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించి గిరిజనుల రాజకీయ హక్కులకు గండికొడుతున్న జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని గిరిజనులకు పిలుపునిచ్చారు.

## వైసీపీ విధ్వంస పాలనకు ముగింపు పలికేందుకే పొత్తులు

- సీనియర్ టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు
- రంగన్నగూడెంలో ఫుల్ జోష్‌లో జరిగిన శంఖారావం



**గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో ఐదు ఏళ్లుగా కొనసాగుతున్న వైసీపీ విధ్వంసానికి ముగింపు పలికేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని సీనియర్ టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు స్పష్టం చేశారు. గన్నవరం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాన్ని వివరిస్తూ క్యాలెండర్లను, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఐదు సంవత్సరాలలో రూ.90వేలు అందించే తాము తీసుకుంటామన్నారు. సామాజిక పెన్షన్లను నెలకు రూ.4000 నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతుందని, టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో మచిలీపట్నం పార్లమెంటు కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి, గన్నవరం నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకి అత్యధిక మెజారిటీ తీసుకొనిరావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి కసు కుర్తి వేణుబాబు, మాజీ సర్పంచ్ ఆళ్ళ మణి కృష్ణ, గ్రామ బీజేపీ నాయకులు కసుకుర్తి వెంకట శాస్త్రులు, గ్రామ టీడీపీ నాయకులు పుసులూరు పూర్ణ వెంకట ప్రసాద్, మైనేని శ్రీనివాసరావు, కసుకుర్తి అర్జునరావు, కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వెంకట నరసింహారావు, మందపాటి రాంబాబు, తలారి యోహాను, ఇలపర్తి సంసోను, గ్రామ యువత నాయకులు ఆళ్ళ సుధాకర్ కనకవల్లి యాకోబు, అలపాటి రాంబాబు, తలారి ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు

**- జనపరెడ్డి సుబ్బారావును పార్టీ కండువాతో స్వాగతించిన చంద్రబాబు, జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (చైతన్యరథం):** జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గత కొంతకాలంగా సబ్దతగా ఉన్న ఆయన సోమవారం జాతీయ టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో గుంటూరు జిల్లా బాపట్లలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు చంద్రబాబు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాతో టీడీపీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడలు నచ్చక గత కొంతకాలం క్రితమే ఆ పార్టీకి రాజీనామా చేశానని విజనరీ నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ సారథి జ్యోతుల నెహ్రూ ను జగ్గంపేట ఎమ్మెల్యేగా ను గెలిపించుకునేందుకు నా శక్తివంచన లేకుండా పనిచేసే రేపు రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి ప్రజలందరినీ చైతన్య పరుస్తానని అన్నారు. ఆయన వెంట కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వివిటి ప్రసాదరావు పాల్గొన్నారు.

## పింఛన్ల సొమ్ము కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్ రెడ్డి : జీవి



వినుకొండ (చైతన్యరథం): పింఛన్ల సొమ్ముతోపాటు ప్రభుత్వ నిధులు 13వేల కోట్ల రూపాయలు తన సొంత కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి దోచిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని పలనాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారులకు ఇవ్వాల్సిన డబ్బును జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పథకాలకు బటన్ నొక్కి మొత్తం ఒక్కసారిగా 13 వేల కోట్లు మార్చి 16వ తేదీ నుండి 30వ తేదీ లోపు జగన్ రెడ్డి అనుకూల కాంట్రాక్టర్లకు ఎన్నికల కోడిని అతిక్రమిస్తూ నిధులు దోచి పెట్టి పింఛన్ సొమ్ము ఇవ్వడానికి వీలు లేకుండా ఖజానా ఖాళీ చేశాడని అన్నారు. తన దుర్మార్గాన్ని కప్పి పెట్టుకోవ దానికి జగన్ రెడ్డి ఎన్నికల కమిషన్ పైన, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన టిడిపి పైన విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు.

పింఛన్ దారుల పట్ల వైకాపాకు చిత్తశుద్ధి ఉంటే ఖజానాలో ఉన్న డబ్బును కాంట్రాక్టర్లకు దోచి పెట్టేవాడు కాదని అన్నారు.

ఖజానాలో నిధులు లేకపోవడం వలనే జగన్ రెడ్డి ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయలేదని అన్నారు. సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించ లేకపోవడానికి జగన్ రెడ్డి సృష్టించిన నిధులు కొరతే కారణమని, ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అసత్యాలను తిప్పి కొట్టిన తెలుగుదేశం పార్టీ

**- పత్రికా సమావేశంలో శావల దేవదత్**



తిరువూరు (చైతన్యరథం): సామాజిక పింఛన్ల పంపిణీ గురించి తెలుగుదేశం పార్టీ పై జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని శావల దేవదత్ వారి కార్యాలయంలో పత్రికా సమావేశంలో తిప్పికొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 28వ తారీఖున ప్రభుత్వం నుండి అధికారులకు ఒక సమాచారం వచ్చిందని, ఏప్రిల్ మూడవ తారీఖున సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తామని ఒక ప్రకటన చేశారని, ప్రతినెల తెల్లవారుజామునే పింఛన్లు ఇస్తున్నట్లు వాలంటీర్లు ఫోటోలు పెట్టేవారు. గుత్తేదారులకు పింఛన్ల సొమ్మంతా బదిలీ చేసి, ఖాళీ ఖజానాతో పింఛన్లు పంచలేమని తెలిసి ముందుగానే ప్రభుత్వం ప్రకటన చేసిందని, ఈ యొక్క పరిపాలన విభాగము అసమర్థత వలన పింఛను పంచ లేకపోయినా పింఛన్లను తెలుగుదేశం వారు ఫిర్యాదు చేయడం వల్లనని బురద జల్లుతున్నారు. వాలంటీర్ల వ్యవస్థ ఎవరికి అనుకూలంగా చేస్తుందో గత కొన్ని సంవత్సరాల నుండి బుజువులు బయట పడుతున్నాయని, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ కొన్ని వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, దానికి కారణం వాలంటీర్ వ్యవస్థని అదియును కేంద్ర ప్రభుత్వం గణాంకాలు తెలియజేశాయని, అదేవిధంగా వాలంటీర్ వ్యవస్థ ప్రజాజీవనానికి ఇబ్బందులు గురి చేస్తున్న సంగతి గ్రహించి, ఎన్నికలు అయ్యే వరకు ఎటువంటి ప్రజా పంపిణీ వ్యవస్థలో వారు పాల్గొనకూడదని, ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు.

అదేవిధంగా నాడు - నేడు అని ఒక పథకం ప్రకటించి నాసిరకమైన పనులతో సర్కారీ బడుల వ్యవస్థను దెబ్బతీశారని, వాటి నిర్వహణ కోసం మీరు గొప్పగా ప్రకటించిన అమ్మఒడి డబ్బులలో నుండి వసూలు చేశారని, ఇలా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించినది కాక విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ విద్యా కమిటీ సభ్యులతో చర్చ గోష్ఠి ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని, దీనిని కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించే ఎన్నికల కమిషన్ అడ్డుకుందని, ఇటువంటి పాలనా పారమైనటువంటి వ్యవహారాలను సక్రమంగా నిర్వహించక రాష్ట్రాన్ని తిరోగమనంలో తీసుకెళ్లిన జగన్మోహన్ రెడ్డి అసమర్థ ప్రభుత్వాన్ని కొన్ని రోజులలో దింపి, సామాజిక పింఛను 4 వేల రూపాయలు ఇంటి వద్దకే చేర్చి, విద్యా వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించి నాణ్యమైన విద్యనందిస్తూ యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించే విధంగా మంచి వ్యవస్థను ఏర్పాటు చేస్తారని, అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి సంక్షేమ పథకాలను కొనసాగించుచూ, అభివృద్ధి కూడా చేస్తూ, సంక్షేమము,అభివృద్ధిని జోడెద్దుగా పరిగెత్తించే చోదకుడిగా (డ్రైవర్ గా) ఉంటానని,జనసేన, బిజెపి లతో కలిసి కూటమి విజయం సాధిస్తుందని, తద్వారా ప్రచారంజకమైన పరిపాలన అందిస్తారని, అందుకు విజనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్ర పురోగమనానికి చుక్కాని లా ఉంటారని తెలియజేశారు.

ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వాలంటీర్ వ్యవస్థను ప్రక్షాళన చేసి కొనసాగిస్తామని తెలియజేసినా కూడా, దుర్భరమైన వాలంటరీ వ్యవస్థ సంక్షేమ పథకాల లబ్ధిదారులను బెదిరిస్తూ, పాసు బుక్కులపై జగన్ రెడ్డి బొమ్మ ఉంచాలని, రాబోవు ఎలక్షన్‌లో జగన్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని, లేనిపక్షంలో మీ సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని, లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వీరిపై ఎన్నికల సంఘం సరైన నిర్ణయం తీసుకుందని, వారిని ఎన్నికల విధులకు దూరంగా పెట్టడమే సరైన విధానం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం తథ్యం



- గొట్టుముక్కలలో సౌమ్య, కేశినేని శివనాథ్ ఎన్నికల ప్రచారం

నందిగామ (చైతన్యరథం) : రాష్ట్రంలోనూ దేశంలోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంటరీ తెదేపా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేకంగా పూజలు చేసిన అనంతరం గ్రామంలో ప్రచారాన్ని చేపట్టారు . ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివనాథ్, తంగిరాల సౌమ్యలకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.

ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుంది. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. వాలంటీర్లు రాజకీయం చేస్తే మాత్రం వారిని వదిలిపెట్టం. సామాజిక పెన్షన్లను వెంటనే పంపిణీ చేయాలి. పంపిణీ చేయకపోతే రెండు రోజుల్లో ఆందోళన చేస్తాం. సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఇంకా చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వారి ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలి. దేశంలో ఎన్డీఏ కూటమి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి రాజధాని నిర్మాణాన్ని చేపడతామన్నారు. పోలవరం నిర్మాణాన్ని చేపడతామని కేశినేని శివనాథ్ అన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిని తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. నందిగామ నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే సోదరులు నందిగామలో నాలుగు రోడ్లు అభివృద్ధి చేసి ఇదే అభివృద్ధి అన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. నందిగామలో లేని 100 పడకల హాస్పిటల్ ఉన్నట్లుగా ప్రచారం చేస్తున్నారన్నారు. నందిగామలో లేని కేంద్రీయ విద్యాలయం ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలన సంక్షేమం పేరుతో అప్పులు పాలు చేశారు. రాష్ట్రంలో విధ్వంసకరపాలెం చేస్తూ అక్రమ కేసులు పెడుతూ ఇబ్బంది పెట్టారు. నందిగామలో తెలుగుదేశం పార్టీ కంచుకోట తిరిగి ఘనవిజయం సాధిస్తాం.తెలుగుదేశం ప్రభుత్వంలోని నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని ఆమె అన్నారు.

## పెదకూరపాడులో గెలిచేది తెలుగుదేశం పార్టీనే : కొమ్మాలపాటి



పెదకూరపాడు (చైతన్య రథం): ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఎన్ని కుయుక్తులు కు పాల్పడ్డా, ఎన్ని విష ప్రచారాలు చేసి నా పెదకూర పాడు నియోజకవర్గంలో గెలిచేది తెలుగుదేశం పార్టీనే అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ అన్నారు. సోమవారం గుంటూరులోని తన నివాసంలో తనను కలిసిన తెదేపా నాయకులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అలాగే పెదకూరపాడు నియోజకవర్గంలో కూడా ప్రజలు తెదేపాకు అండగా నిలబడ్డారు. తెదేపా గెలుపును తెలుసుకున్న వైకాపా నేతలు వికృతంగా విష ప్రచారం చేస్తున్నారు. గత ఐదేళ్లలో తెదేపా నేతలపై కార్యకర్తలపై వైకాపా నేతలు పెట్టిన అక్రమ కేసులు వాటిని అడ్డుపెట్టి పోలీసులు వేధింపులు ఎవరు మర్చిపోలే దన్నారు. సమయం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని ఆ సమయం వచ్చిందని ఓటుతో గట్టిగా బుద్ధి చెప్తారు. రాజధాని అమరావతి నిర్వీర్యం చేసి ఈ ప్రాంతాన్ని వెనకబాటుకు గురిచేసిన వైకాపా నేతలకు గ్రామాల్లో కొచ్చి ఓటు అడిగే హక్కు లేదు. అమరావతి రాజధాని స్మశానం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత విధ్వంసకారుడో అతనికి మద్దతు పలికిన ఈ ప్రాంత వైకాపా నాయకులు కూడా అంతే విధ్వంసకారులవుతారు. అసెంబ్లీలో అమరావతి రాజధాని వద్దని ఓటు వేసిన వైకాపా నేతలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు.

## వృద్ధులు... వికలాంగులకు ఇంటింటి పెన్షన్ అందచేయండి

**- ఆర్వోకు విజ్ఞప్తి చేసిన ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : పెన్షన్ పంపిణీ కేంద్రాలకు వృద్దులు, వికలాంగులు వచ్చి పెన్షన్లు తీసుకోలేని పరిస్థితి ఉన్నందున వారి కోసం ఇంటింటి వెళ్లి పెన్షన్లు అందచేసేందుకు ఏర్పాట్లు చేపట్టాలని రాజమహేంద్రవరం సిటీ నియోజవకర్గ టీడీపీ - జనసేన బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. ఈ మేరకు ఆయన రాజమహేంద్రవరం రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్దులు, వికలాంగులు నగరంలో చాలా మంది ఉన్నారని, వారంతా ఇబ్బందిపడుతూ నడుచుకుంటూ వచ్చి పెన్షన్లు తీసుకోలేరని, అందువల్ల వారి వరకూ ఇంటింటి వెళ్లి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు.

## రాజకీయ లబ్ధి కోసమే పింఛన్ల పంపిణీ విషయంలో వైసీపీ రాజకీయం

**- లక్షల్లో సచివాలయ ఉద్యోగులు ఉంటే పింఛన్ పంపిణీకి ఎందుకు వినియోగించడం లేదు**

**- నరసరావుపేట ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకుల వలనే పింఛన్ పంపిణీ ఆగిపోయిందని వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు టీడీపీ,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డా. చదలవాడ అరవింద బాబు ఖండించారు. రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నేతలు పింఛన్ల పంపిణీ విషయంలో రాజకీయం చేస్తున్నారని డా.చదలవాడ అరవిందబాబు మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలైన వాలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయడానికి టీడీపీ వ్యతిరేకించింది కానీ పింఛన్ పంపిణీని వ్యతిరేకించలేదన్నారు.రాష్ట్రంలో లక్షల సంఖ్యలో సచివాలయ ఉద్యోగులు ఉంటే వారిని ఇంటింటికి పంపి ఎందుకు పింఛన్ పంపిణీ చేయలేకపోయారని నిలదీశారు. కేవలం వృద్ధులను ఇబ్బందుల గురి చేసి ఆ ఇబ్బందులకు కారణం చంద్రబాబు అని చూపించి రాజకీయ లబ్ధి పొందడానికే జగన్ అండ్ కో వికృత రాజకీయాలు చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో గెలుపు కోసం వివేకానంద రెడ్డికి గొడ్డలి వెట్లు వేసి ప్రతిపక్ష నాయకుడి మీద హత్య ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందారని జగన్ కుట్ర రాజకీయాలు ప్రజలందరికీ గమనిస్తున్నారని ఈసారి జగన్ కుట్ర రాజకీయాలను ప్రజలు తిప్పి కొడతారన్నారు.

చైతన్యరథం

# పింఛన్లు ఆలస్యానికి జగనే కారకుడు

- నిధులు కొరత కారణంగానే ఫింఛన్ల పంపిణీ ఆలస్యం
- టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేయదం దుర్మార్గం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా 15 రోజుల్లో సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. 15 వేలకు పైగా సచివాలయాల్లోని 1.35 లక్షల మంది గ్రామ/ వార్డు సచివాలయ ఉద్యోగులు సునాయసంగా ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా ఎందుకు ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. పింఛనదారులైన వృద్ధులు, దివ్యాంగులు, మహిళల్ని మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలోని సచివాలయాలకు 42 డిగ్రీలకుపైగా ఉంటున్న ఎండల్లో నడిపించి... ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బందులకు గురిచేసి... చంద్రబాబు కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని వైసీపీ ప్రచారం చేసేలా ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ మేరకు సోమవారం గుంటూరులోని తన కార్యాలయంలో మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... జగన్‌రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే పింఛనధారులు, వాలంటీర్లు నష్టపోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు కేవలం రూ.5,000 జీతం ఇచ్చి జగన్‌రెడ్డి వారి జీవితాలు నాశనం చేస్తున్నాడని, ఎన్నికల్లో వారిని ప్రైవేట్ సైన్యంగా వాడుకునేందుకు కుట్రకు తెరతీశాడని అన్నారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు, నేరుగా డబ్బు పంపిణీ చేసే కార్యక్రమాలకు దూరంగా ఉంచడంతో కుడితిలో పడ్డ ఎలకలా వైసీపీ ముఠా తయారైందని... అందుకే ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చిన వెంటనే ఒక్కసారిగా రోదిస్తున్నారని అన్నారు. వాలంటీర్లపై నిజంగా ప్రేమ ఉంటే వారి చేత ఎన్నికలు విధులు చేయించి కేసులు పెట్టె పరిస్థితి కల్పించేవారు కాదని... కానీ వారిని కేవలం ప్రైవేట్ సైన్యంగా వాడుకోవాలనుకున్నారు. అందుకే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఉలికి పడుతున్నారని అన్నారు. లక్షలాది మంది సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, అంగన్వాడి, డ్వాక్రా, ఆశా కార్యకర్తలు లాంటి ఎంతోమంది ఉన్నప్పటికీ వారి గురించి ఆలోచించకుండా కేవలం వాలంటీర్ల విషయంలోనే ఇంతగా ఉలికిపడాల్సిన అవసరం ఏంటి అని ప్రశ్నించారు. నిజంగా పింఛన్లు పంపిణీ లాంటి పనులే ఆగిపోతాయని భావిస్తే ప్రత్యామ్నా యంగా ఉన్న అంగన్వాడీలు ఆశ వర్కర్ల చేత ఎందుకు పంపిణీ చేయించకూడదు? జగన్‌రెడ్డికి వైసీపీ ముఠాకి ప్రజాసేవకంటే వాలంటీర్ల ద్వారా ఓటర్లను బెదిరించడమే ముఖ్యమని, అందుకే వాలంటీర్ విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చిన వెంటనే జగన్ శిబిరంలో వణుకు మొదలైందన్నారు.

మూకుమ్మడిగా తెలుగుదేశంపార్టీపైకి వైసీపీ మాఫీని ఉసిగొల్పి వాలంటీర్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుంది. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం పింఛనుదారులకు నెలకు రూ.4,000 పెన్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి సెర్ఫ్, సీఈవో మురళీధర్ రెడ్డి పింఛన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ.4,000 పింఛన్ అందిస్తోందని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

# తిరోగమనంలో ఏపీ



- జగన్ పాలతో ప్రజల బతుకులు రివర్స్
- రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే నాయకుడు చంద్రబాబు
- టీడీపీ నేత బూర్ల రామాంజనేయులు వెల్లడి

**ప్రత్తిపాడు (చైతన్యరథం):** ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని నియోజకవర్గ టీడీపీ నేత బూర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. సోమవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ రెడ్డి పాలనలో మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ శాతం నమోదయ్యాయని, నిత్యావసర ధరలు గాలిలో ఉంటే... కరెంట్ బిల్లులు మోత మోగిపోతుందన్నారు. జగన్ రెడ్డి మూడు ముక్కలాట దెబ్బతో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని, అసమర్థ, అవినీతి పాలన కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. పొరుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే... ఏపీ మాత్రం తిరోగమనంలో పయనిస్తుంద న్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన రివర్స్ పాలనతో ప్రజల బతుకులు రివర్స్ అయ్యాయని, ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబునాయుడు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ చంద్రబాబు అని, తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడం ఖాయమన్నారు. వైసీపీ పాలనలో సగం నిలిచిపోయిన పెద్ద ప్రాజెక్టులు అందుబాటులోకి రావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని కోరారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఏర్పడిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.

పెన్షన్లు విషయంలో ప్రభుత్వం ప్రజల్ని పక్కదారి పట్టిస్తుందని, నిధులు లేకపోవడంతోనే పింఛన్లు ఇవ్వడం లేదని అన్నారు. వాలంటీర్లను ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూడాలని ఈసీ నిర్ణయం తీసుకుంది, పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగులను ఉపయోగించి ఒక్కరోజులోనే అర్హులైనవారందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని రామాంజనేయుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, తుమ్మేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీపై జగన్ సర్కార్ విష ప్రచారం

- ఖజానా ఖాళీ కావడంతోనే జగన్ ప్రభుత్వం డ్రామాలు
- సాక్షి పేపర్ లో ఏప్రియల్ 3న పింఛను ఇస్తామని 5 రోజుల క్రితమే వచ్చిన వార్త నిజం కాదా?
- దీనిపై తోట సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్



**మండపేట (చైతన్యరథం):** ఫింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి, ఖజానా ఖాళీ కావడంతో జగన్ ప్రభుత్వం మరో కొత్త డ్రామాకి తెరలేపారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మండిపడ్డారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియాతో సమావేశంలో ఆయన తోట త్రిమూర్తులు పై దుమ్మెత్తిపోశారు. ఆయనది నాలుకో తాడి బద్దో అర్ధం కావడం లేదన్నారు. ఫింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని తెలుదేశంపార్టీది కాదన్నారు. వారు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవటానికి తమపై రుద్దడం సిగ్గుచేటన్నారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయవచ్చునన్నారు. కాని పేదలపై అంత ప్రేమ ఉన్న జగన్ రెడ్డి ఏప్రియల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫింఛన్లు పంపిణీ చేయాలని ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు. ఒకటో తారీఖున ఫింఛన్లు ఇవ్వాల్సిన డబ్బును మరియు జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయుత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్యశ్రీ కి ఇవ్వాల్సిన నిధులు రూ.13 వేల కోట్లు, మార్చి 16 నుంచి 30వ తారీఖు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టారని, దీంతో ఫింఛన్లు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవన్నారు. అందుకే తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్ రెడ్డి ఎన్నికల కమిషన్ పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, టీడీపీ పైన దుష్ప్రచారం చేయిస్తున్నారని దుయ్యబట్టారు. బ్యాంకులకు శెలవు అని తెలిసి ఆ ముందురోజే డబ్బులు ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. ఈరోజు వరకూ మూడు మండలాలకు, మున్సిపాలిటీకి ఫింఛన్లు పంపిణీ చెయ్యటానికి డబ్బులు రాని విషయం వాస్తవమా? కాదా? తోట త్రిమూర్తులు సమాధానం చెప్పాలన్నారు. ఫింఛను దారుల పట్ల వైకాపాకు ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టకుండా ఫింఛన్లకు నిధుల కొరత పెట్టేవారు కాదన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించను పంపిణీ చేయించకపోవడానికి కారణం నిధులు కొరతే గాని తెలుగుదేశంపార్టీ కాదన్నారు. దీనికి ఋజువు ఏప్రియల్ 3వ తారీఖు నుంచి ఫించన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్తను ప్రచురించింద న్నారు. ఎందుకు ఇలా సాక్షిలో రాశారో తోట త్రిమూర్తులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ది కోసం దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ఇటువంటి నీచరాజకీయాలు చెయ్యటం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. వైకాపా కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను తమ ప్రభుత్వంలో కొనసాగిస్తామని ఇప్పటికే తమ నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అనేక సంధర్భాలలో చెప్పటం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫించను దారులకు నెలకు రూ.4,000/-లు ఫించన్‌ను, రేషన్‌ను వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాదా ప్రసాదరావు, చింతపల్లి రామకృష్ణ, కుక్కల రామారావు, సూరంపూడి గనిరాజు, వాసంశెట్టి శ్రీనివాసు, తదితర్లు పాల్గొన్నారు.



అమరావతి మండలం ఎంద్రాయి, నరుకులపాడు, ఎనికపాడు గ్రామ నాయకులతో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి సమావేశమై నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సూచించారు.

# పింఛన్ల సొమ్ము మెక్కిన జగన్ ప్రభుత్వం

- ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేయడం దుర్మార్గం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** రాష్ట్రంలో 63 లక్షల మంది పింఛనుదారులైన అవ్వా- తాతలకు అందాల్సిన సొమ్మును మెక్కిన జగన్ ప్రభుత్వం... తిరిగి ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. వాలంటీర్లను బూచిగా చూపించి రాజకీయ క్రీడకు జగన్ రెడ్డి తెర లేపారని అన్నారు. పింఛన్లు పంపిణీ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే రాష్ట్రంలో ఉన్న 1.35 లక్షల సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లతో ఇంటిం టికి పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. పింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్ రెడ్డి... నిధులు లేకపోవడంతోనే పింఛన్ల పంపిణీ చేపట్టలేదన్నారు. ఎన్డీయే కూటమి పార్టీలు కానీ, టీడీపీపార్టీ కానీ వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వం చెప్పిన విధంగా ఈనెల మూడవ తారీఖున పింఛన్లు ఇంటింటికి వెళ్లి అందించాలని డిమాండ్ చేశారు.

**చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ...** వాలంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా జగన్‌రెడ్డి వైసీపీ కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేస్తున్నాడని అన్నారు. వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకుడయ్యాడని అన్నారు. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక జగన్‌రెడ్డి తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగం పరిచినందునే ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందని అన్నారు.

**రామలింగేశ్వరరావు మాట్లాడుతూ..** పింఛనుదారుల పట్ల వైసీపీ ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేది కాద న్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి కారణం నిధులు కొరతే గాని, ఎన్నికల కమిషన్ కాదన్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మీడియా కోర్డినేటర్ చెరుకూరి శ్రీధర్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబొయిన రామలింగేశ్వరరావు, కౌన్సిలర్ నంబురి రామచంద్రరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, కంపా రాజేంద్ర, గుమ్మడి ప్రసాద్, చేసు ప్రసాద్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, తోట కృపవరం పాల్గొన్నారు.

# రాజస్థాన్ చేతుల్లో ముంబై చిత్తు



ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు ఓటమిపాలైంది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో పేలవ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ 6వికెట్ల తేడాతో చిత్తయ్యింది.

బౌలింగ్‌లో ట్రెంట్ బౌల్ట్(3/22), యుజ్వేంద్ర చాహల్(3/11), బ్యాటింగ్‌లో రియాన్ పరాగ్(39 బంతుల్లో 5 ఫోర్లు, 3సిక్స్‌లతో 54 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 125 పరుగులే చేసింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా(21 బంతుల్లో 6 ఫోర్లతో 34), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 సిక్స్‌లతో 32) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో చాహల్, బౌల్ట్‌కు తోడుగా నంద్రే బర్గర్ రెండు, ఆవేశ్ ఖాన్ ఓ వికెట్ పడగొట్టారు.

అనంతరం రాజస్థాన్ రాయల్స్ 15.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 127పరుగులు చేసి 27బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. రియాన్ పరాగ్ ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్ మూడు వికెట్లు తీయగా.. క్వెనా మఫకా ఓ వికెట్ పడగొట్టాడు.

ఈ సీజన్‌లో రియాన్ పరాగ్ నిలకడగా రాణిస్తున్నాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ సూపర్ ఫామ్ కనబర్చాడు. లక్నోతో మ్యాచ్‌లో 43 పరుగులు చేసిన అతను ఢిల్లీ క్యాపిటల్స్‌తో 84 పరుగులతో అజేయంగా నిలిచాడు. తాజా మ్యాచ్‌లో మరో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో రియాన్ పరాగ్ ఆగడం లేదుగా..అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

స్వల్ప స్కోర్ కావడంతో ముంబై బౌలర్లు ఏం చేయలేకపోయారు. ఆకాశ్ మధ్వాల్ మూడు వికెట్లు తీసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చేయాల్సిన లక్ష్యం చిన్నది కావడంతో రాజస్థాన్ రాయల్స్ ఆడుతూ పాడుతూ గెలిచింది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న ముంబై ఇండియన్స్.. తాజా మ్యాచ్‌లో అత్యల్ప స్కోర్ నమోదు చేసింది.

# చరిత్ర సృష్టించిన ముంబై ఇండియన్స్



ముంబై ఇండియన్స్ జట్టు చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే 250 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా వాంఖడే వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ ఈ ఫీట్ సాధించింది.

ఐపీఎల్ అరంగేట్ర సీజన్ నుంచి లీగ్‌లో కొనసాగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల కంటే ముందే ముంబై ఇండియన్స్ ఈ ఫీట్ సాధించింది. 17 ఏళ్ల చరిత్రలో ముంబై ఇండియన్స్ ఐదుసార్లు టైటిల్ గెలిచింది. ఐదు టైటిళ్ల సాధించిన మరో జట్టు చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ నిషేధంతో రెండు సీజన్లకు దూరంగా ఉండటంతో ముంబై ఇండియన్స్‌కు ఈ ఫీట్ దక్కింది. ఒకవేళ చెన్నై సూపర్ కింగ్స్ 17 ఏళ్ల పాటు ఆడి ఉంటే ఎప్పుడో ఈ ఫీట్ సాధించేది. ఆ జట్టు ఐదు టైటిళ్లతో పాటు అత్యధికసార్లు ప్లే ఆఫ్స్ చేరింది. ఐపీఎల్ బెట్టింగ్ ఆరోపణల నేపథ్యంలో సీఎస్‌కే 2016, 2017 సీజన్లు ఆడలేదు.

అత్యధిక ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన జాబితాలో ముంబై ఇండియన్స్ టాప్‌లో ఉండగా.. ఆర్‌సీబీ(241), కేకేఆర్(239), పంజాబ్ కింగ్స్(235), చెన్నై సూపర్ కింగ్స్(228) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# 5 రికార్డులు బ్రేక్ చేసిన 'ధోనీ'



స్టార్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ చరిత్ర సృష్టించాడు. వైజాగ్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా అయిదు రికార్డులు బ్రేక్ చేశాడు. వికెట్ కీపర్-బ్యాటర్‌గా అరుదైన ఘనతలు సాధించాడు. రెగ్యులర్ క్రికెట్‌కు దూరమైనా కూడా 42 ఏళ్ల వయస్సులో ధోనీ ధనాధన్ బ్యాటింగ్‌తో రికార్డులు బద్దలుకొట్టడం విశేషం.

ఢిల్లీతో నిన్న జరిగిన మ్యాచ్‌లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ 16 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో ధోనీ పలు రికార్డులు సాధించాడు. టీ20 క్రికెట్‌లో 7000 పరుగులు సాధించిన తొలి ఆసియా వికెట్ కీపర్‌గా ధోనీ చరిత్ర సృష్టించాడు.

ఓ ఓవర్‌లో 20 కంటే ఎక్కువ పరుగులను అత్యధిక సార్లు సాధించిన భారత క్రికెటర్‌గా ధోనీ చరిత్రకెక్కాడు. అలాగే 19, 20వ ఓవర్లలో 100 సిక్సర్లు బాదిన తొలి క్రికెటర్‌గా ధోనీ రికార్డు సాధించాడు. అంతేగాక ఐపీఎల్‌లో 5000 పరుగులు పూర్తి చేసిన తొలి వికెట్ కీపర్‌గా రికార్డు నెలకొల్పాడు. వికెట్ కీపర్‌గానూ మహీ స్పెషల్ రికార్డు అందుకున్నాడు. టీ20ల్లో 300 వికెట్ల సాధించడంలో భాగస్వామ్యమైన తొలి వికెట్ కీపర్‌గా అరుదైన ఘనత సాధించాడు.

ఈ సీజన్‌లో తొలిసారి బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ ఒకే ఇన్నింగ్స్‌తో ఇన్ని రికార్డులు బ్రేక్ చేయడం విశేషం. సీఎస్‌కే ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో ధోనీ బ్యాటింగ్‌కు రాని విషయం తెలిసిందే. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 20 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లకు అయిదు వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (52: 35 బంతుల్లో, 5×4, 3×6), రిషబ్ పంత్ (51: 32 బంతుల్లో 4×4, 3×6), పృథ్వీ షా (43: 27 బంతుల్లో 4×4, 2×6) సత్తాచాటారు. పతిరన (3/31) మూడు వికెట్లు తీశాడు.

అనంతరం ఛేదనలో చెన్నై 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 171 పరుగులే చేసింది. అజింక్య రహానె (45: 30 బంతుల్లో, 5×4, 2×6), ఎంఎస్ ధోనీ (37: 16 బంతుల్లో, 4×4, 3×6) పోరాడారు. ముకేశ్ కుమార్ (3/21) మూడు, ఖలీల్ అహ్మద్ (2/21) రెండు వికెట్లతో సీఎస్‌కేను దెబ్బ కొట్టారు.

# 100 కోట్ల లక్ష్యంవైపు దూసుకుపోతున్న 'టిల్లు స్క్వేర్'



ప్రేక్షకులను మెప్పించేలా సినిమా తీస్తే.. యంగ్ హీరో సినిమాకి కూడా స్టార్ హీరో సినిమా రేంజ్ లో కలెక్షన్లు వస్తాయని 'టిల్లు స్క్వేర్' రుజువు చేస్తోంది. ఈ సినిమా మంచి అంచనాలతో మార్చి 29న విడుదలై.. బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం మూడు రోజుల్లోనే రూ.68 కోట్ల గ్రాస్ రాబట్టిన 'టిల్లు స్క్వేర్'.. రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది.

ఫస్ట్ పార్ట్ మంచి హిట్ అవడంతో సీక్వెల్‌పై ఫస్ట్ నుంచే పాజిటీవ్ రెస్పాన్స్ ఉంది. అందులోనూ పోస్టర్స్, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో మరింత హైప్ ఏర్పడింది. దీంతో సినిమా రిలీజ్ అవ్వగానే సినీ ప్రియులు థియేటర్లకు పరుగులు పెట్టారు. ఇందులో కూడా కామెడీ టైమింగ్‌తో పాటు రొమాన్స్‌ను యాడ్ చేశారు. దీంతో సినిమాపై రెస్పాన్స్ మరో స్థాయికి చేరుకుంది.

రెండు గంటల నిడివితో వచ్చి నాన్ స్టాప్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో కడుపుబ్బా నవ్వించేసింది. ఇదే క్రమంలో థియేటర్లు వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఇక వసూళ్ల పరంగా ఈ మూవీ మోత మోగించేస్తోంది. ఈ సినిమా మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఆ టాక్‌కి తగ్గట్టే వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మూవీ మేకర్స్ ప్రకటించిన దాని ప్రకారం, మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ.23.7 కోట్ల గ్రాస్, రెండో రోజు రూ.21.6 కోట్ల గ్రాస్ రాబట్టగా.. మూడో రోజు రూ.22.8 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.68.1 కోట్ల గ్రాస్ సాధించింది. బాక్సాఫీస్ దగ్గర 'టిల్లు స్క్వేర్' జోరు చూస్తుంటే.. మొదటి వారంలోనే రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరేలా ఉందని అభిప్రాయపడుతున్నారు.

# 200 కోట్ల క్లబ్‌లోకి 'సైతాన్'



అజయ్ దేవగన్, మాధవన్, జ్యోతిక, జంకి బోడివాల ప్రధాన పాత్రల్లో, డైరెక్టర్ వికాస్ బాల్ దర్శకత్వం లో తెరకెక్కిన సూపర్ నాచురల్ హారర్ మూవీ సైతాన్. ఈ చిత్రం థియేటర్లలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ సినిమా ఇప్పటి వరకూ 142.06 కోట్ల రూపాయల నెట్ వసూళ్లు రాబట్టింది.

ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం 201.73 కోట్ల రూపాయలకిపైగా వసూళ్లు చేసింది. జియో స్టూడియోస్, దేవగన్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్ బ్యానర్లపై నిర్మించిన ఈ చిత్రానికి అమిత్ త్రివేది సంగీతం అందించారు. ఈ సినిమా మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆసక్తికర విషయాలు వెల్లడించిన విజయ్



అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ స్టార్ మూవీ ఏప్రిల్ 5, 2024న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రంకి పరశురామ్ దర్శకత్వం వహించగా, గోపీ సుందర్ సంగీతం అందించారు. ఈ చిత్రం రిలీజ్ కి దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేయడం జరిగింది. నేడు జరిగిన ప్రెస్ మీట్ లో హీరో విజయ్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. కేరింత ఆడిషన్ కి వెళ్తే తనను రిజెక్ట్ చేశారు అని, అప్పుడే వీళ్ళందరికీ నేనంటే ఏంటో చూపిస్తా అని అనుకున్నా అన్నట్లు తెలిపారు. ఫైనల్ గా ఇప్పుడు అదే బ్యానర్ లో ఏప్రిల్ 5 కి సినిమా వస్తున్నట్లు తెలిపారు.

## 'టిల్లు స్క్వేర్' సినిమా చూసి మెగాస్టార్ ఫిదా



'టిల్లు స్క్వేర్' చిత్రాన్ని వీక్షించిన మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని అభినందించారు. 'డీజే టిల్లు' తనకు బాగా నచ్చిన చిత్రమని, ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' కూడా ఎంతగానో నచ్చిందని చెప్పిన చిరంజీవి, చిత్ర బృందంపై ప్రశంసలు కురిపించారు. చిరంజీవి మాట్లాడుతూ.. "డీజే టిల్లు నాకు బాగా నచ్చిన సినిమా. ఆ సినిమా చూసి ముచ్చటేసి, సిద్ధుని ఇంటికి పిలిపించుకొని అభినందించాను. ఇప్పుడు సిద్ధు 'టిల్లు స్క్వేర్'తో మళ్ళీ మన ముందుకు వచ్చాడు. ఈ సినిమా నాకు చాలా నచ్చింది. సినిమా హిట్‌కి సీక్వెల్ అంటే ప్రేక్షకుల్లో అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు. కానీ మూవీ టీం అంతా కలిసి ప్రేక్షకులు మెచ్చేలా సీక్వెల్ ని అందించడంలో విజయం సాధించారు. అదే ఉత్కంఠ, అదే సరదా, అదే నవ్వులతోటి ఈ 'టిల్లు స్క్వేర్'ని ఎంతో ఎంజాయ్ చేశాను. నటుడిగా, కథకుడిగా వ్యవహరిస్తూ ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి ప్రధాన కారణమైన సిద్ధు జొన్నలగడ్డని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే దర్శకుడు మల్లిక్, నిర్మాత వంశీ, ఎడిటర్ నవీన్‌ని అభినందించారు.

## షాకింగ్ టీఆర్పీ రేటింగ్ రాబట్టిన "జవాన్"



బాలీవుడ్ స్టార్ హీరో, కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ జవాన్. ఈ చిత్రం థియేటర్లలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టి, సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. ఈ చిత్రం ఇటీవల వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ప్రముఖ టీవీ ఛానల్ అయిన జీ తెలుగులో ప్రసారం అయ్యింది. ఈ చిత్రంకి సంబంధించిన టీఆర్పీ రేటింగ్ తాజాగా వెలువడింది. ఈ చిత్రం 2.86 టీఆర్పీ రేటింగ్‌ను రాబట్టడం జరిగింది. ఇది షాకింగ్ రెస్పాన్స్ అని చెప్పాలి. థియేటర్లలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన చిత్రంకి ఇంత తక్కువ టీఆర్పీ రేటింగ్ రావడం షాక్. ఈ చిత్రం లో నయనతార హీరోయిన్‌గా నటించగా, దీపికా పదుకునే, విజయ్ సేతుపతిలు కీలక పాత్రల్లో నటించారు.

# తిహార్ జైలుకు అరవింద్ కేజ్రీవాల్

## - 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించిన కోర్ట్



**ఢిల్లీ:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా... తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో సీఎంను కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు... ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. "విచారణకు సీఎం సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలి" అని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు సోమవారమే ఆయనను జైలుకు తరలించారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ... "ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదు" అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టై తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

# జైల్లో చదివేందుకు ఆ పుస్తకాలు కోరిన కేజ్రీవాల్



**ఢిల్లీ:** మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు రౌజ్ అవెన్యూకోర్టు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను తిహార్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో ఆయన కోర్టుకు కొన్ని అభ్యర్థనలు చేశారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది అప్లికేషన్ సమర్పించారు. జైలులో చదివేందుకు తనకు మూడు పుస్తకాలు కావాలని కేజ్రీవాల్ కోరారు. రామాయణం, భగవద్గీత, జర్నలిస్టు నీరజా ఛౌదరీ రాసిన హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ వంటి పుస్తకాలు జైల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే ఒక బల్ల, కుర్చీ, మెడిసిన్స్, డైట్ ప్రకారం ఆహారం అందించాలని అడిగారు. ఇప్పటికే ధరిస్తోన్న లాకెట్‌ను కొనసాగించేందుకు అనుమతించాలని కోరారు. మద్యం కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ నేటితో ముగియడంతో సీఎంను కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ క్రమంలోనే కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.

# దిలీప్ ఘోష్, సుప్రియాలకు ఈసీ వార్నింగ్



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల వేళ భాజపా ఎంపీ దిలీప్ ఘోష్, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనేత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నుంచి వారి వ్యాఖ్యలను నిరంతరం పర్యవేక్షిస్తామని వెల్లడించింది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై అనుచిత వ్యాఖ్యలకు గానూ దిలీప్ ఘోష్, భాజపా అభ్యర్థి కంగనా రనౌత్‌పై అభ్యంతరకర పోస్టు పెట్టినందుకు గానూ సుప్రియా శ్రీనేత్‌కు ఇటీవల ఈసీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దీనిపై ఈ నేతలు వివరణ ఇచ్చారు. వాటిని పరిశీలించిన ఈసీ... వీరిద్దరికీ వార్నింగ్ ఇచ్చింది. "వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకుని వీరిద్దరూ దిగజారి మాట్లాడినట్లు స్పష్టమైంది. ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లే. బహిరంగ వేదికలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు వారు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇకపై ఎన్నికల ప్రచారానికి సంబంధించి వారు చేసే ప్రసంగాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తాం" అని ఈసీ వెల్లడించింది. ఈ వ్యాఖ్యలకు గానూ వార్నింగ్ నోటీసులు వారి సంబంధిత పార్టీల అధినేతలకు కూడా పంపించారు. తమ నేతలు బహిరంగ వేదికలపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా పార్టీలు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానం నుంచి నటి కంగనా రనౌత్‌ను భాజపా నిలబెట్టిన సంగతి తెలిసిందే. దీన్ని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా తన సోషల్‌మీడియాలో అభ్యంతరకర పోస్ట్ పెట్టారు. విమర్శలు రావడంతో దాన్ని తొలగించారు. ఆ పోస్ట్ తాను చేయలేదని వెల్లడించారు. మరోవైపు, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని కించపరుస్తూ భాజపా ఎంపీ దిలీప్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై వివరణ ఇవ్వాలని భాజపా కోరడంతో ఆయన దీదీకి క్షమాపణలు చెప్పారు.

# రూ. 3,500 కోట్ల ఐటీ నోటీసులపై కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ముందు వరుస ఐటీ నోటీసులతో సతమతమవుతన్న కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. దాదాపు రూ.3500 కోట్ల పన్ను డిమాండ్ల నోటీసులకు సంబంధించి ప్రతిపక్ష పార్టీపై ప్రస్తుతం ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోబోమని ఆదాయపు పన్ను విభాగం వెల్లడించింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ఐటీ శాఖ తెలిపింది. పన్ను డిమాండ్ల నోటీసులను సవాల్ చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఐటీ విభాగం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... "కాంగ్రెస్ రాజకీయ పార్టీ. ప్రస్తుతం దేశంలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నందున ఆ పార్టీపై ఎలాంటి బలవంతపు చర్యలకు దిగబోం. దీనిపై తుది తీర్పు వచ్చేదాకా ముందస్తు చర్యలు చేపట్టం" అని తెలిపారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను న్యాయస్థానం జులై 24వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల ఐటీ విభాగం కాంగ్రెస్‌కు వరుసగా నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. 2017-18 నుంచి 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీలతో కలిపి రూ.1,823 కోట్లు చెల్లించాలని గత శుక్రవారం నోటీసులిచ్చింది. అనంతరం 2014-15 నుంచి 2016-17 మదింపు సంవత్సరాలకు సంబంధించి మరో రూ.1744 కోట్లు కట్టాలని ఇంకో తాఖీదు పంపింది. ఈ నోటీసుల ప్రకారం కాంగ్రెస్ పార్టీ మొత్తం రూ.3561 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆదాయపుపన్ను బకాయిలు చూపించి కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి ఐటీ అధికారులు రూ.185 కోట్లను రికవరీ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. లోక్‌సభ ఎన్నికల వేళ "పన్ను ఉగ్రవాదం"తో ప్రధాన ప్రతిపక్షాన్ని ఆర్థికంగా కుంగదీయాలని కేంద్రం కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ ఆరోపించింది.

# విచారణలో మంత్రులు భరద్వాజ్, అతిశీ పేర్లను ప్రస్తావించిన కేజ్రీవాల్ : ఈడీ



**ఢిల్లీ:** లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీ విచారణలో కీలక విషయాలను వెల్లడించారు. నిందితుడైన విజయ్ నాయర్ తన మంత్రి వర్గంలోని ఇద్దరికి రిపోర్టు చేసేవాడని పేర్కొన్నట్లు ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు రౌజ్ అవెన్యూ కోర్టుకు సోమవారం తెలిపారు. ఈవెంట్స్ కంపెనీ ఓన్లీ మచ్ లౌడర్ సీఈవో విజయ్ నాయర్‌ను ఈ కేసులో 2022 లోనే అరెస్టు చేశారు. అయన ఎప్పటినుంచో ఆప్‌తో కలిసి పనిచేస్తున్నారు. "నాయర్ తనకు రిపోర్టు చేయడని విచారణ సమయంలో కేజ్రీవాల్ తెలిపారు. మంత్రులు అతిశీ, సౌరబ్ భరద్వాజ్‌కు మాత్రమే అతడు నివేదించేవాడు" అని రాజు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. తొలిసారి ఈ కేసులో కోర్టు ఎదుట ఈ ఇద్దరి మంత్రుల పేర్లు ప్రస్తావనకు వచ్చాయి. ఆ సమయంలో వారు కోర్టు రూమ్‌లోనే ఉన్నారు. దీనిపై ఓ మీడియా సంస్థ అతిశీని ప్రశ్నించగా... ఆమె ఎటువంటి సమాధానం ఇవ్వకుండానే వెళ్లిపోయారు. గతంలో ఆప్ రాజ్యసభ ఎంపీ ఎన్‌డీ గుప్తా ఈడీ ఎదుట వాంగ్మూలం ఇచ్చే సమయంలో ఒకసారి ఆతిశీ పేరును ప్రస్తావించారు. గోవా పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఆమె పని చేశారని వెల్లడించారు.

**నేను గోవా ఎన్నికల ప్రచారంలో లేను: కైలాశ్ గహ్లోత్**

ఆప్ మంత్రి కైలాశ్ గహ్లోత్ ఈడీ విచారణ తర్వాత తొలిసారి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "నన్ను అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను. ప్రభుత్వం సివిల్ లేన్స్‌లో నాకు బంగ్లాను కేటాయించింది. కానీ, నేను వసంత్‌కుంజ్‌లోని ఇంట్లోనే ఉంటున్నాను. నా పిల్లలు అక్కడికి రావడానికి ఇష్టపడలేదు. దీంతో ఆ బంగ్లాలో విజయ్‌నాయర్ ఉంటున్నాడు. ఈడీ ఎలాంటి క్రాస్ క్వశ్చన్స్ అడగలేదు. నాకు జారీ అయిన రెండు సమన్లకే స్పందించి విచారణకు హాజరయ్యాను. మరికొంత సమయం కోరాను. ఇక గోవా ఎన్నికల ప్రచారంలో నేను పాల్గొనలేదు. అక్కడ ఏం జరిగిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం అదేరోజు దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించి మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు... ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారుచేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి విజయ్‌నాయర్... గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఆ ఏడు రాష్ట్రాల్లో వేడిగాలులు... వాతావరణ శాఖ హెచ్చరికలు



**ఢిల్లీ:** వేసవి కాలం కావడంతో దేశ ప్రజలకు ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో భారత్ తీవ్రమైన వేడి గాలులను ఎదుర్కొంటుందని తెలిపింది. ఏప్రిల్ 19 నుంచి దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నందునా ఐఎండీ కీలక సూచనలు జారీ చేసింది. భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ.."మధ్య, పశ్చిమ ద్వీపకల్ప భాగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ కాలంలో చాలా ప్రాంతాలలో వేడిగాలులు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో 10 నుంచి 20 రోజులపాటు వేడిగాలులు వీస్తాయి. సాధారణ స్థాయి నాలుగు నుంచి ఎనిమిది రోజుల వరకు ఉంటుంది. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఏప్రిల్‌లో దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

ఇదే నెలలో మధ్య భారతదేశంలోని అనేక ప్రాంతాలు, ఉత్తర మైదానాలు, దక్షిణ భారత్‌లోని పరిసర ప్రాంతాలలో సాధారణ కంటే ఎక్కువ వేడిగాలులు వీస్తాయి. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో ఏప్రిల్‌లో వేడి తరంగాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది" అని మృత్యుంజయ్ అంచనా వేశారు. ప్రజలు వేడిగాలుల ప్రభావం నుంచి తమను తాము రక్షించుకోవాలని.. బయట ఎక్కువగా తిరగకూడదని డాక్టర్లు చెబుతున్నారు. శీతల పానీయాలు తాగాలని.. డీహైడ్రేషన్ సమస్యతో బాధపడేవారు డాక్టర్‌ని సంప్రదించాలని సూచిస్తున్నారు.


సచివాలయ సిబ్బంది,
గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ
ఎందుకు చేయలేదు
జగన్ ?
#PensionsDongaJagan